# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 12 సంచిక : 68 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శుక్రవారం 14 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :68 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | FRI 14 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తాం

### భారత్-ఈయూ సదస్సులో సీఎం చంద్రబాబు

- ముగిసిన భారత్-ఈయూ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం
- గ్రీన్ ఎనర్జీయే ప్రపంచానికి కీలకమని స్పష్టం చేసిన చంద్రబాబు
- ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతామని సీఎం ప్రకటన
- నౌకా నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెట్టాలని విదేశీ సంస్థలకు పిలుపు
- ప్రకృతి విపత్తులకు భూతాపమే కారణమని ఆందోళన

పెన్ పవర్ డెస్క్:భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం ముగిసింది. ఈ సదస్సులో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు.. సుస్థిరాభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ ప్రాముఖ్యతపై కీలక ప్రసంగం చేశారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ'గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ



- పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి సమక్షంలో తైవాన్ ప్రతినిధి బృందంతో ఎంఓయూలు
- పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ కంపెనీల ఆసక్తి
- రాష్ట్ర ప్రభుత్వ సహకారం బాగుందని కొనియాడిన తైవాన్ ప్రతినిధి బృందం

వివరాలు 2లో..

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

## ఒకేరోజు 5 కంపెనీలకు లోకేశ్ భూమిపూజ









- ఉత్సాహంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రజలు
- సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన తదితర కంపెనీలకు లోకేశ్ భూమిపూజ
- వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి భూమిపూజ

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు ఒకరోజు ముందే ఐటీ పండుగ వచ్చింది. సమ్మిట్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేశ్ గురువారం ఒకేరోజు 5 కంపెనీలకు భూమిపూజ చేశారు. పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 30 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కంపెనీల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు నగర ప్రజలు నీరాజనాలు పట్టారు. భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖ గూగుల్ ఏఐ హబ్ ప్రకటన తర్వాత నగరానికి ఐటీ కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోగా, తాజాగా సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె.రహేజా, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సైయిల్స్ సాఫ్ట్‌వేర్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో సైయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ అడ్వాన్స్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ ఎండీ %ద% సీఈవో కిరణ్ మాట్లాడుతూ... విశాఖలో రూ.21 కోట్లతో సైయిల్ సంస్థ ఏర్పాటు చేసే

వివరాలు 2లో..

## ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం
- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:ఇప్పటికే ఏపీలో చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడు తుండగా, వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది.

వివరాలు 2లో..

## అది మా చట్టబద్ధమైన భూమి: పవన్‌పై మిథున్ రెడ్డి ఫైర్

- పెద్దిరెడ్డి భూకబ్జాలపై పవన్ కళ్యాణ్ ఏరియల్ సర్వే
- విచారణ జరపాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి
- పవన్ ఆరోపణలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి
- చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్
- ఆ భూమి 2000లోనే చట్టబద్ధంగా కొన్నామన్న మిథున్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చా రు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములు ఆక్రమించారంటూ పవన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలను నిరూపించాలని

వివరాలు 2లో..

## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం చంద్రబాబుపై జగన్ సెటైర్లు

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు
- 'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా
- వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ
- ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు అని వ్యాఖ్య
- పచ్చి అబద్ధాలతో ప్రచారం చేసుకోవడం హేయమన్న జగన్



వివరాలు 2లో..



## పగలు డాక్టర్.. సాయంత్రం 4 తర్వాత టెర్రరిస్ట్.. షహీన్ సయీద్ డబుల్ లైఫ్ బట్టబయలు

- ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ షహీన్
- జైషే మహమ్మద్ మహిళా విభాగానికి హెడ్‌గా నిఘా వర్గాల గుర్తింపు
- సాయంత్రం 4 తర్వాతే తన 'అసలు పని' మొదలయ్యేదని వెల్లడి
- దేశవ్యాప్తంగా 32 కార్లతో వరుస పేలుళ్లకు భారీ కుట్ర
- టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్లు నిర్ధారణ

వివరాలు 2లో..

## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున



- మంత్రిపై పరువు నష్టం కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడి
- గతంలో నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ వ్యాఖ్యలు
- మొన్న క్షమాపణలు చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్

వివరాలు 2లో..

## విద్యా వ్యవస్థ చచ్చిపోయింది.. విద్యార్థులారా మేల్కొనండి

- ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయిందన్న రామ్ గోపాల్ వర్మ
- జ్ఞాపకశక్తి ఆధారిత విద్యా విధానం ఇక పనికిరాదని వ్యాఖ్య
- ఏఐ టూల్స్ వాడటం నేర్వడమే నిజమైన విద్య అని సూచన



పెన్ పవర్ డెస్క్:వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం నేపథ్యంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పూర్తిగా "చనిపోయింది" అంటూ ఆయన చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో

వివరాలు 2లో..

## విదేశాల్లోని భారత ఉద్యోగులకు గుడ్ న్యూస్... కేంద్రం సరికొత్త బిల్లు!

- విదేశీ ఉద్యోగుల కోసం కేంద్రం కొత్త మొబిలిటీ బిల్లు-2025
- భారత నిపుణులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడం లక్ష్యం
- 1983 నాటి వలస చట్టం స్థానంలో నూతన నిబంధనలు
- వలసల స్థానంలో నైపుణ్యాలను ఎగుమతి చేసే సరికొత్త వ్యూహం
- అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుల కొరతే భారత్‌కు అవకాశం
- యూకేతో ఒప్పందం వల్ల భారత కంపెనీలకు ఏటా రూ.4,000 కోట్ల ఆదా

పెన్ పవర్ డెస్క్:విదేశాల్లో పనిచేస్తున్న, పనిచేయడానికి వెళుతున్న భారతీయ కార్మికులు, నిపుణుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో వలసలపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, భారత ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడంతో పాటు, వారు తమ ఉద్యోగ కాలం ముగిశాక



వివరాలు 2లో..

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

- మొదటి పేజి తరువాయి

ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

**ఐస్పేస్ సాఫ్ట్‌వేర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సీఈఓ రమేశ్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు.

**ఫీనోమ్ డెవలప్ మెంట్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేశ్‌తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో–ఫౌండర్ హరి బైర్రెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్‌పై రెండు దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై దృష్టిసారిస్తామని తెలిపారు.

**రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటీ స్పేస్/కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లు, జీసీసీ కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేశ్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ చైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1,250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఐటీ/ఐటీఈఎస్ ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# పెద్దిరెడ్డి కుటుంబం చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు

వైసీపీలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలకనేత. ఆయన ఒక రకంగా చెప్పాలంటే.. జగన్ తర్వాత ఆయన మాత్రమేనని అంటారంతా. ఎందుకంటే జగన్ కు అంతా తానే అయి వ్యవహరించేది కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమేనంటారు. అలాంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై ఎప్పటి నుంచో కూటమి ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని స్పెషల్ ఇన్విస్టిగేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపు 70 రోజులకు పైగానే రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిథున్ రెడ్డి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో అందరూ ఓడిపోయినా పెద్దిరెడ్డి కుటుంబం మాత్రం ఓటమి చవి చూడలేదు.

**ముగ్గురు గెలిచినా...**

పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయం సాధించారు. చిత్తూరు జిల్లాలో ఈ రెండు మాత్రమే వైసీపీకి దక్కాయి. పార్లమెంటు నియోజకవర్గాల్లో వచ్చిన మూడు స్థానాల్లో ఒకటి కడప, మరొకటి అరకు, ఇంకొకటి రాజంపేట మాత్రమే. అలా పాతుకుపోయిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా వేళ్లతో సహా పెకిలించడానికి ప్రయత్నాలు మొదలయినట్లే కనిపిస్తుంది. అటవీ భూముల ఆక్రమణ విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డంగా బుక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటవీ భూముల చట్ట ప్రకారం శిక్షలు కూడా భారీగా పడే అవకాశాలుంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు.

**వైరం ఈ నాటిది కాదు...**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధ్య వైరం ఈ నాటిది కాదు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఇద్దరూ చదువుకునే రోజులలో తలెత్తిన వైరం నేటికీ రాజకీయంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల విషయంలో చిక్కుల్లో పడినట్లేనని అంటున్నారు. అందులోనూ ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖను పర్యవేక్షిస్తున్న పవన్ కల్యాణ్ బయటపెట్టిన వీడియోతో దాదాపు 74 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆక్రమించుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయనకు కష్టాలు మొదలయినట్లేనని అంటున్నారు. అందుకోసమే పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్లినట్లు కూడా వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి వీడియోను చిత్రీకరించడం కూడా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇరికించడానికేనన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పెద్దాయన పెద్దిరెడ్డి రెడీ అవ్వాల్సిందే అన్నట్లుంది పరిస్థితి.

## విదేశాల్లోని భారత ఉద్యోగులకు గుడ్ న్యూస్...

# కేంద్రం సరికొత్త బిల్లు!

- మొదటి పేజి తరువాయి

తిరిగి స్వదేశానికి వచ్చేలా ప్రోత్సహించేందుకు 'ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ అండ్ వెల్ఫేర్) బిల్లు, 2025'ను ప్రతిపాదించింది.ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది డిప్లొమాట్' కథనం ప్రకారం, ఈ కొత్త బిల్లు కేవలం వలస విధానంలో మార్పు కాదు, ఆర్థిక దౌత్యంలో కార్మిక శక్తిని ఒక మూలస్తంభంగా మార్చే ప్రయత్నం. ఇప్పటివరకు అమల్లో ఉన్న 1983 నాటి పాత వలస చట్టం స్థానంలో ఈ కొత్త బిల్లు సమగ్రమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురానుంది. ఇది కేవలం విదేశీ ఉపాధిని సులభతరం చేయడమే కాకుండా, ఉద్యోగులు సురక్షితంగా తిరిగి రావడం, స్వదేశంలో వారి పునరేకీకరణకు కూడా భరోసా ఇస్తుంది.ఈ బిల్లు ద్వారా భారత ప్రభుత్వం తన కార్మికుల వలసలను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేయకుండా, వారి ఉద్యోగ నిబంధనలపై ఇతర దేశాలతో చురుగ్గా చర్చలు జరుపుతోంది. 2014 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూరప్, ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లోని దాదాపు 20 దేశాలతో కార్మిక మొబిలిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. "అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గి కార్మికుల కొరత ఏర్పడుతుంటే, భారత్ వంటి దేశాల్లో స్థిరమైన జనాభా ఉన్నా ఉద్యోగాల కొరత ఉంది. ఈ సమస్యకు శాశ్వత వలసలు పరిష్కారం కాదు, ఎందుకంటే దీనివల్ల రాజకీయ వ్యతిరేకత వస్తోంది. అందుకే, భారత్ తన నైపుణ్యాలను ఒక నిర్ణీత కాలపరిమితితో ఎగుమతి చేసే మార్గాన్ని ఎంచుకుంది" అని ఆ కథనం విశ్లేషించింది.భారత్ అతిపెద్ద ఆస్తి 25 ఏళ్లలోపు వయసున్న 60 కోట్లకు పైగా యువత కాగా, అభివృద్ధి చెందిన దేశాలు తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ అధ్యయనం ప్రకారం, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 4.5 నుంచి 5 కోట్ల మంది కార్మికుల కొరత ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలు భారతీయ కార్మికుల కోసం చురుగ్గా ప్రయత్నిస్తున్నాయి.ఇప్పటికే భారత్ కుదుర్చుకుంటున్న ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉదాహరణకు, భారత్–యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (%జజుూా%) ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు అక్కడి సామాజిక భద్రతా చందాలు చెల్లించకుండా మూడేళ్లపాటు మినహాయింపు పొందారు. దీనివల్ల భారత కంపెనీలకు ఏటా సుమారు రూ.4,000 కోట్ల ఆదా అవుతుందని అంచనా.ప్రతిపాదిత కొత్త బిల్లు వివిధ దేశాల ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంచడానికి, అంతర్జాతీయ వలస ఒప్పందాలను పర్యవేక్షించడానికి, డేటా ఆధారిత విధానాలను రూపొందించడానికి దోహదపడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా, విదేశాలకు వెళ్లే భారతీయుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కులను కాపాడటానికి అవసరమైన వ్యవస్థలను ఇది బలోపేతం చేయనుంది.

# పగలు డాక్టర్.. సాయంత్రం 4 తర్వాత టెర్రరిస్ట్..

ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ సయీద్ పగలు వైద్యురాలిగా పనిచేస్తూ, సాయంత్రం కాగానే ఉగ్రవాద కార్యకలాపాల్లో మునిగి తేలేదని విచారణలో తేలింది. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు ఫరీదాబాద్‌లోని అల్–ఫలా మెడికల్ సైన్సెస్ కాలేజీలో తన ఉద్యోగం ముగిశాకే, తన 'అసలు పని' మొదలవుతుందని షహీన్ తరచూ చెప్పేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.ఎన్డీటీవీ కథనం ప్రకారం, షహీన్ ప్రవర్తన చాలా విచిత్రంగా ఉండేదని ఆమె సహోద్యోగి ఒకరు తెలిపారు. ఆమె ఎప్పుడూ తన వెంట ప్రార్థనలకు ఉపయోగించే తస్బీహ్ (జపమాల), హదీస్ పుస్తకాన్ని ఉంచుకునేదని, సంస్థ నిబంధనలను పాటించకుండా ఎవరికీ చెప్పకుండానే తరచూ బయటకు వెళ్లిపోయేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో సదరు విద్యాసంస్థ, షహీన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది.పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (%జీవవీ%) ఉగ్రవాద సంస్థ మహిళా విభాగానికి షహీన్ హెడ్‌గా పనిచేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. లక్నో నివాసి అయిన షహీన్‌ను సోమవారం అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే, ఉమర్ మహమ్మద్ అనే మరో ఉగ్రవాది ఎర్రకోట వద్ద పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారుతో ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గతంలో షహీన్ కాన్పూర్ మెడికల్ కాలేజీ, కన్నౌజ్ మెడికల్ కాలేజీలలో ఫార్మాకాలజీ విభాగాధిపతిగా కూడా పనిచేసింది.ఈ కేసులో షహీన్‌కు ముందే డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్‌లను అరెస్ట్ చేయడం 'వైట్ కాలర్ టెర్రరిజం' కోణాన్ని తెరపైకి తెచ్చింది. ఉగ్రకుట్రకు ఉపయోగించిన రెండు కార్లను షహీన్ పేరు మీదే గుర్తించారు. అసాల్ట్ రైఫిల్, బుల్లెట్లు లభించిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారును షకీల్ వాడగా, బాంబు డెలివరీ కోసం సిద్ధం చేసిన మారుతీ బ్రెజాను షహీన్ స్వయంగా నడిపేదని అధికారులు తెలిపారు.దేశ రాజధాని సహా పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు ఈ ముఠా భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏకంగా 32 కార్లను సిద్ధం చేసినట్లు సమాచారం. బుధవారం మరో ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల రవాణాకు దీన్ని వాడినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి తెలిపారు.పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో – తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది.పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్‌కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ–జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటిరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది.వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు– ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు.ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.

**ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ**

ఆంధ్రప్రదేశ్?లో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %జ××% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి–ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ–ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు–ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

# చంద్రబాబుపై జగన్ సెటైర్లు

ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశామంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శించారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు.తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు చ%జతీవసఱ్‌జప్త్రశీతీదీుఎబ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉద్ధృతం చేశారు.

# ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తాం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా భూతాపం పెరిగిపోవడం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "క్లౌడ్ బరస్ట్ వంటి ఘటనలతో నగరాలు నీట మునుగుతున్నాయి. ఒకేచోట 40 సెంటీమీటర్ల వర్షపాతం కురవడం వంటి తీవ్ర పరిణామాలు గ్లోబల్ వార్మింగ్ వల్లే సంభవిస్తున్నాయి. ఈ ఉత్పాతాలను ఎదుర్కోవాలంటే మనమంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేయాలి" అని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి రానున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్, ఈయూ మరింత సమర్థంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం భారత్ నౌకా నిర్మాణ రంగంలో వెనుకబడి ఉంది. ఈ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయి. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ముందుకు రావాలి" అని విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించారు.గ్రీన్ ఎనర్జీతో పాటు ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ ఏపీ కీలకంగా పనిచేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో పండించిన 'అరకు కాఫీ' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. మానవాళి సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు. గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.

## అది మా చట్టబద్ధమైన భూమి:

# పవన్‌పై మిథున్ రెడ్డి ఫైర్

- మొదటి పేజి తరువాయి

సవాల్ విసిరారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు.

పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్‌లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

- మొదటి పేజి తరువాయి

బంగాళాఖా తంలో ఏర్పడనున్న అల్ప పీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం, నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# విద్యా వ్యవస్థ చచ్చిపోయింది.. విద్యార్థులారా మేల్కొనండి

- మొదటి పేజి తరువాయి

ప్రకంపనలు సృష్టిస్తోంది. "విద్యార్థులారా మేల్కొండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. "ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృధా చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం."ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు" అని వ్యాఖ్యానించిన వర్మ, "ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు" అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

# ముగడ రాజారావు అభినందించిన ఎమ్మెల్యే వెలగపూడి





**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 13:**ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ గా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన ముగడ రాజారావు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో13 వ వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ.మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు.గాడి సత్యం. జ్యోతి. 11వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 11వ వార్డు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ముగడ రాజారావు ను అభినందిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి సభ వేదిక వరకు తరలివచ్చారు.

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## అమ్మవారి దారకొండ గ్రామ ప్రజల

# రహదారి కష్టాలు!

### రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని అమ్మవారి దారకొండ పంచాయతీ రోడ్డు పనులు సంవత్సరాలుగా నిలిచిపోయి ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు సంవత్సరాల క్రితం తారు రోడ్డు పనులు ప్రారంభమైనా, ఇప్పటికీ పూర్తి స్థాయిలో పూర్తికాకపోవడం వల్ల గ్రామ ప్రజలు ప్రయాణాలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానికుల కథనం ప్రకారం,రోడ్డు పనులు ప్రారంభించి కొంత దూరం మాత్రమే చిప్స్, కంకర వేయగా, వర్షాల కారణంగా అవి కూడా పూర్తిగా కొట్టుకుపోయాయి. ఫలితంగా గ్రామానికి రాకపోకలు దాదాపు నిలిచిపోయి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొంది.ఈ సంవత్సరం జనవరి 2, 2025న జిల్లా కలెక్టర్ చప్పర్ల గ్రామానికి వచ్చి, అమ్మవారి దారకొండ బ్రిడ్జి వద్ద స్థితిగతులు పరిశీలించి, "మూడు నెలల్లో చప్పర్ల నుండి అమ్మవారి దారకొండ మీదుగా దుర్గం వరకు తారు రోడ్డు పూర్తవ్వాలి" అని అధికారులను ఆదేశించారు. కానీ, పదకొండు నెలలు గడిచిన ఇప్పటికీ పనులు మళ్లీ ప్రారంభం కాలేదు. "కాంట్రాక్టర్‌తో మాట్లాడితే దసరా తర్వాత పనులు మొదలవుతాయని చెప్పారు. ఇప్పుడు మళ్లీ సంక్రాంతి తర్వాత ప్రారంభిస్తామని చెబుతున్నారు. ఇలాగే వాయిదా వేస్తూ పోతే మేము మరో 10%-%20 సంవత్సరాలు కూడా కాలినడకనే నడవాల్సి వస్తుంది," అని గ్రామస్తులు వాపోయారు. ప్రభుత్వం మరియు ఐటీడీఏ అధికారులు వెంటనే స్పందించి, రోడ్డు పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామస్థులు స్వయంగా స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మత్తులు చేసుకుంటూ తమ కష్టాలను తాము భరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రీన్ ఎనర్జీ, షిప్ బిల్డింగ్, క్వాంటం టెక్నాలజీతో

# ఏపీకి నూతన దశ ముఖ్యమంత్రి చంద్రబాబు






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13:**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని రంగాల్లో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వెల్లడించారు. గురువారం విశాఖలో జరిగిన ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై మాట్లాడారు.

ఈ సమావేశంలో ఆర్మేనియా ఆర్థిక మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా దేశాల ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణి, సీఐఐ ప్రతినిధు లు, వివిధ సంస్థల సీఈఓలు హాజరయ్యారు. భారత్-యూరప్ మధ్య సుస్థిరాభివృద్ధి భాగస్వామ్యంపై చర్చలు జరిగాయి.

**గ్రీన్ ఎనర్జీ, డ్రోన్లు, క్వాంటం టెక్నాలజీపై దృష్టి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ,విశాఖపట్నం అద్భుతమైన సాగరతీర నగరం. ఈ ప్రాంతంలో గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ను ఏర్పాటు చేస్తోంది. సబ్‌సీ కేబుల్ కూడా ఇక్కడి నుంచే వెళ్తుంది. గతంలో ఐటీని ఎలా ప్రోత్సహించా మో, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డ్రోన్, స్పేస్ రంగాలపై దృష్టి సారిస్తున్నాం అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో దేశంలోని తొలి క్వాంటం వ్యాలీను స్థాపిస్తున్నా మని తెలిపారు. "కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ, ఏపీలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించాం. డ్రోన్ టెక్నాలజీని డిఫెన్స్, వ్యవ సాయం, పరిశ్రమలలో విస్తృతంగా వినియోగించబోతున్నాం అని చెప్పారు.

**"పోర్టులే మా బలం"**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీ ముందంజలో ఉందని సీఎం తెలిపారు. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. భార త్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. అందులో ఏపీ 160 గిగావాట్ల ఉత్ప త్తిని సాధించేందుకు కృషి చేస్తోంది. త్వరలోనే ఏపీ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారబోతోంది, అన్నారు.పోర్టులు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని చంద్రబాబు నాయుడు చెప్పారు. "ఏపీ పోర్టులు రైల్వేలు, విమానాశ్రయాలు, ప్రధాన నగరాలతో అనుసంధానమవుతున్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇస్తుంది. నౌకా నిర్మాణ రంగంలో కూడా ఏపీని ప్రధాన కేంద్రంగా తీర్చి దిద్దుతున్నాం. పెట్టుబడిదారులు ఈ రంగాన్ని వినియోగించుకోవాలి, అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు సౌకర్యాలు ఎస్కార్ట్ ఆఫీసర్ల నియామకం ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నాం. పెట్టుబడిదారులకు కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తున్నాం. గూగుల్ ప్రాజెక్టుకు రికార్డు స్థాయిలో వేగంగా అనుమతులు ఇచ్చాం. పెట్టుబడిదారులు ఇబ్బందులు పడకుండా ప్రతి ప్రాజెక్టుకు ఎస్కార్ట్ ఆఫీసర్ను నియమిస్తాం," అని సీఎం హామీ ఇచ్చారు.ప్రపంచ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ "గేట్‌వే ఆఫ్ ఇండియా"గా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్గానిక్ ఫుడ్ రంగాల్లో పెట్టుబడుల కు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. "ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. ఇదే విధంగా మరిన్ని రంగాల్లో కూడా ఏపీ ముందు కు వెళ్లాలని ఆశిస్తున్నాం," అన్నారు.

**"2047 నాటికి భారత్ అగ్రదేశం ముందుంటుంది ఆంధ్రప్రదేశ్"**

2047 నాటికి భారత్ ప్రపంచ అగ్రదేశంగా మారుతుంది. ఆ మార్గంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంటుంది. యూరప్ దేశాల పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇది ప్రణాళికల దశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశకు బలమైన సంకేతం ఇచ్చిన ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంగా నిలిచింది.

## చింతాలమ్మ ఘాట్ రోడ్డు

# రోడ్డులో విరిగిపడిన కొండ చరియలు...!





### రాకపోకలకు అంతరాయం...

### ప్రయాణికులు అవస్థలు...

**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 13 :** ఇటీవల నిర్మాణం చేపట్టిన హైవే జాతీయ రహదారి నిర్మాణంలో కొండచరియలు విరిగిపడి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ హైవై రోడ్డులో ఏర్పడిన అంతరాయం తో సుమారు 4, గంటలపాటు ట్రాపిక్ కు ఇరుపక్కలా వెళ్ళే ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడినట్టు తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఇటీవల చింతాలమ్మ హైవై ఘాట్ రోడ్డు మలుపులు చుట్టూ ఉన్న ఎత్తైన కొండచరియలు డొలిచి నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘాట్ రోడ్డు హై వే రహదారిలో చేపట్టిన పనులను తీవాసి లతో కంచే వేసినప్పటికీ తిరిగి మళ్ళీ అదే చోట కొండచరియలు విరిగిపడటంతో మట్టిపెళ్ళలు రోడ్డు పైకి రావటంతో ట్రాపిక్ కు తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో హైవే కాంట్రాక్టర్లు చొరవ తీసుకుని ఈ మట్టి పెళ్ళలను తొలగించారు. దాదాపు 3 గంటల పాటు ఇరువైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగటంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# విశాఖ పర్యాటకానికి కొత్త పుంతలు తొక్కుతోంది



మంత్రి కందుల దుర్గేశ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13 :**విశాఖపట్నం పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గురువారం సాయంత్రం పలు ప్రాజెక్టులను సందర్శించారు. మంత్రి దుర్గేశ్ ముందుగా టీ.యు-142 యుద్ధ విమాన మ్యూజియంని సందర్శించి, అదే ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన "మాయా వరల్డ్" ఆకర్షణను పరిశీలించారు. అనంతరం వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపా ల్తో కలిసి ఇటీవల ప్రారంభించిన హెలికాప్టర్ మ్యూజియంను సందర్శించారు.ఈ సందర్భం గా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మ్యూజియం నిర్మా ణం, సౌకర్యాలు, ప్రజల స్పందనపై మంత్రికి వివరాలు తెలియజేశారు. హేలీ మ్యూజియం పర్యాటకులను ఆకర్షించే మరో ప్రధాన ఆకర్షణ గా నిలుస్తోందని చెప్పారు.అలాగే కైలాసగిరిపై నిర్మాణంలో ఉన్న "త్రిశూల్ ప్రాజెక్ట్"ను వచ్చే మహాశివరాత్రి నాటికి ప్రజలకు అందుబాటు లోకి తేవడమే లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జ్ను విశాఖలో ప్రారంభించేందుకు చివరి దశ సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. మంత్రి దుర్గేశ్ విశాఖను "పర్యాటకానికి చిరునామా"గా మార్చే దిశగా వీఎమ్ఆర్డిఏ చేపడుతున్న ప్రాజెక్టులు ప్రశంసనీయమని అన్నారు. పర్యాటకాభివృద్ధిలో క్రియాశీలంగా ఉన్న చైర్మన్ ప్రణవ్ గోపాల్ ని శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఏ అధికారులు, సిబ్బంది, మాయా వరల్డ్ ప్రతినిధి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భీంపోలు పంచాయతీలో వైసిపి కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా ప్రజల మద్దతు





**అనంతగిరి నవంబర్ 13 పెన్ పవర్** రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కక్షపూరిత వైఖరి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురువారం బీంపోలు పంచాయతీలో కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమాన్ని వైసిపి ఎంపీపీ నీలవేణి, వైసిపి అనంతగిరి మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ, పార్టీ శ్రేణులతో ఆధ్వర్యంలో నిర్వహచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యురాలు శోభ హైమావతి హాజరయ్యారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా నిరసన ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొని వ్యతిరేకతను తెలిపారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం విరమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం స్వలాభం కోసం కాసులకు కక్కుర్తిపడి వైద్య కళాశాలను ప్రైవేటిపరం చేసిందని, అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. ఆయన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో విలేకర్ల సమక్షంలో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అనుచరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, కక్షపూరిత వైఖరి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలపాలని, ఈరోజు వైద్య కళాశాల, రాను రాను అన్నీ ప్రవేటి కరణ చేస్తాయని, ప్రజలు దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఎస్. కోట మాజీ శాసనసభ్యురాలు శోభ హైమావతి మాట్లాడారు కోటి సంతకాల సేకరణకు ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయాలని, టిడిపి ప్రభుత్వం కుట్ర పరిపాల, రాజకీయం తిప్పి కొట్టేందుకు రాష్ట్ర ప్రజలు తమకు మద్దతు పూర్తి స్థాయిలో తెలపాలని, టిడిపి ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు తిప్పి కొడదామని తెలిపి, తొందరలోనే కోటి సంతకాలు సేకరణ రాష్ట్ర గవర్నర్కు అందజేస్తామని ఆమె అన్నారు.

**పాఠశాలలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం**

భీంపోలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల మెను అమలు తీరుపై ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, డిప్యూటీ వార్డెన్ రూపావతి కి ప్రశ్నించారు. నాణ్యత లోపంతో మెను అందిస్తున్నట్లు తమ దృష్టిలోకి వచ్చిందని ఆకస్మిక తనిఖీలలో ఎవరైన నాణ్యత లేని మెనూ అమలు చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని, విద్యార్థులకు విద్యార్థులకు అందించాల్సిన మెనూ వారికి పూర్తిస్థాయిలో అందిచాలని, విద్యార్థుల ఆరోగ్య సమస్యలు పూర్తిగా తెలుసుకొని సకాలంలో వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రధానోపాధ్యాయురాలు తో స్వరూప రాణి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో దూరు గంగన్న దొర, మధుసూదన్, వాలసి సర్పంచ్ సన్యాసిరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అప్పారావు, కాశీపట్నం కార్యవర్గం సభ్యులు సన్యాసిరావు, గిరిజన సంఘం ఉపాధ్యక్షులు రమణ, చిలకలగడ్డ సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ జన్ని అప్పారావు, పాడి కృష్ణమూర్తి, భీంపోలు వైస్ సర్పంచ్ అప్పలకొండ, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో ప్రతిభ పురస్కారం - 2025 అందుకున్న డా. గోకాడ మణికంఠ శ్రావణి



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,నవంబర్ 13**

విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, విశాఖపట్నం, భౌతికశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. గోకాడ మణికంఠ శ్రావణికి విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ప్రతిభ పురస్కారం - 2025 లభించినందుకు కళాశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు .

ఈ పురస్కారం ప్రథమ్ సంస్థ తరఫున ప్రతి రెండేళ్లకోసారి కళలు, సంగీతం, నృత్యం, క్రీడలు, విద్య, సాంస్కృతికం, సామాజిక సేవ వంటి విభాగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖ వ్యక్తులకు ప్రదానం చేయబడుతుంది. ఈ సంవత్సరం విద్యా విభాగంలో అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా డా. శ్రావణి కి ఈ పురస్కారం లభించింది.

డా. శ్రావణి తన విద్యా ప్రస్థానంలో అనేక విశేష విజయాలను సాధించారు. ఆమె తన పీజీలో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించి, ఆ విజయానికి గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రతిభా అవార్డు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతులమీదుగా స్వర్ణ పతకాలు అందుకున్నారు. డి ఎస్ టి -ఇన్స్పైర్ ఫెలోగా పీహెచ్.డి పూర్తిచేశారు. విజయాలు మరియు ఆమె విద్యా రంగంలో చేసిన కృషిని గుర్తిస్తూ, ప్రథమ్ సంస్థ ఈ పురస్కారం ప్రదానం చేసిందని .

విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్, సిబ్బంది, మరియు విద్యార్థులు డా. గోకాడ మణికంఠ శ్రావణికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని కళాశాల యజమాన్యం పత్రికా ముఖంగా తెలియజేశారు .

# జాజుల బంధ కొత్త పాఠశాల ప్రారంభం...!





- దింషా నృత్యం చేసి పండగ చేసుకున్న ఆదివాసీలు
- డీఈవో, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం

**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 13:** తమ జాజుల బంధ గ్రామంలో కొత్త పాఠశాల ప్రారంభం కావడంతో ఆదివాసీలు దింసా నృత్యాలతో హోరెత్తించారు, చిన్నారులు చిందులేశారు. మండలంలోని మూలపేట పంచాయితీ జాజుల బంధ గ్రామంలో 30 ఆదివాసి కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల భవనం లేకపోవడంతో 2023-24 లో గ్రామస్తులే స్వయంగా షెడ్ నిర్మించుకున్నారు. మాతృభూమి అనే స్వచ్ఛంద సంస్థ 1,35,000 రూపాయలతో విద్యా సామాగ్రిని సమకూర్చారు. ఆ సమస్త ప్రతినిధులు విద్యార్థులకు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. అన్నీ ఉన్న మాకు ఉపాధ్యాయుడు లేరంటూ కొన్నేళ్లు తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీంతో మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. వెంటనే జాజుల బంధ గ్రామానికి పాఠశాల మంజూరు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆదేశించింది. దీని ఫలితంగా గురువారం డీఈఓ బ్రహ్మాజీరావు, ఆల్టర్నేట్ స్కూల్ కోఆర్డినేటర్ కుర్మారావ్, ఎంఈఓ రాంబాబు, మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, మండల కోఆర్డినేటర్ కోటిలింగం పడాల్, పంచాయతీ కార్యదర్శి ఎస్ రవీంద్ర, తదితరులు ఈ పాఠశాలను ప్రారంభించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు దింసా ముత్యాలు చేసి పండగ చేసుకున్నారు. తమ గ్రామానికి పాఠశాల రావడంతో నూతన విద్యా కమిటీ చైర్మన్ మర్రి కామేశ్వరరావు, గ్రామ పెద్ద కొండ తంబాలి వెంకట్రావు, తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ మా గ్రామంలో పాఠశాల మంజూరు అయ్యి ప్రారంభం అవ్వడంతో అధికారులు అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మదకద్రవ్యాల నిరోధానికి ప్రతిజ్ఞ

- పాడేరు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో.
- మాదకద్రవ్యాలు,నిరోధకలు, శిక్షలు గురించి, పోక్సో యాక్ట్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ గురించి వివరణ.
- ఈగల్ సీఐ రమేష్ రుద్రా.



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 13:**

ఈగల్ ఐజీపీ శ్రీ ఆకే రవికృష్ణ, ఐపీస్ ఆదేశాల మేరకు పాడేరు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో...

%ూూ=% జిల్లా, పాడేరు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇందులో ఈగల్ సీఐ. రమేష్ రుద్రా మాట్లాడుతూ ఇటీవలి కాలం లో విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడటానికి గల కారణలను, వాటి బారిన పడితే కలిగే నష్టాలను, గంజాయి, డ్రగ్స్ అలవాటు పడకుండా ఉండటానికి పాటించవలసిన నియమాలను విద్యార్థులకు వివరించటం జరిగింది.

ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను విద్యార్థుల చేత పలికించటం జరిగింది.

మాదక ద్రవ్యాల నిరోదానికి ప్రతిజ్ఞను చేయించడం జరిగింది

ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ గురించి వివరించటం జరిగింది.

అదేవిధంగా %ూూ=% జిల్లా %చీఖూ% సీఐ రవి కుమార్, మాదకద్రవ్యాల నిరోధక చట్టాల, శిక్షలు గురించి, పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ లగురించి వివరించారు.

%ూూ=% జిల్లా సోషల్ మీడియా సీఐ పి వెంకట రమణ సైబర్ నేరాలు, సైబర్ నేరాలు బారినపడకుండా పాటించు నియమాలు గురించి వివరించారు

ఈ కార్యక్రమం లో ఈగల్ సీఐ రమేష్ రుద్రా గారు మరియు ఈగల్ సిబ్బంది, %ూూ=% జిల్లా %చీఖూ% సీఐ రవికుమార్ , సోషల్ మీడియా సీఐ పి. వెంకట రమణ , సిహెచ్జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ లెక్చరర్ సిహెచ్. రమాదేవి , సిబ్బంది మరియు పాడేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్సాముండా జయంతోత్సవానికిభారీగాతరలిరండి

**కొయ్యూరు మండల అబ్జర్వర్ రొంగలి గోపి శ్రీనివాస్**



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 13 :**ఈనెల 16న పాడేరులో నిర్వహించనున్న గిరిజన స్వతంత్ర సమరయోధుడు భగవాన్ బిరస ముండా 150వ జయంతోత్సవ కార్యక్రమానికి ప్రజలంతా స్వచ్ఛందంగా బారీగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, కొయ్యూరు మండల పరిశీలకులు రొంగలి గోపి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 16న అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాతి గౌరవ్ దివస్ భగవాన్ బిర్సాముండా 150 జయంతి వేడుకల విజయవంతనికై బిజెపి ఆధ్వర్యంలో కొయ్యూరులో జరుగుతున్న ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రచారంలో భాగంగా రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు పార్కును సందర్శించి విప్లవ జ్యోతి అల్లూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వతంత్ర సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ధైర్యంగా ఎదిరించి తన విల్లంబులతో వీరోచిత పోరాటం చేసిన గిరిజన స్వతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు. ఎందరో గిరిజనులను చైతన్యపరచి స్వతంత్ర ఉద్యమానికి సన్నద్ధం చేశారన్నారు. అటువంటి మహనీయుని 150వ జయంతి కార్యక్రమాన్ని పాడేరులో నిర్వహిస్తుండగా ఆ కార్యక్రమానికి ఒడిస్సా ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేస్తుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింహాచలం, ఓబీసీ మోర్చా జిల్లా నేత సుబ్రహ్మణ్యం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు, సొసైటీ డైరెక్టర్ చందర్రావు బిజెపి నేత మేడిబోయిన చక్రరావు, అన్నపూర్ణ ఉష తదితర పలువురు పాల్గొన్నారు.

## విశాఖలో సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు రెడీ!

**ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే వేదికగా సదస్సు**




**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 13 :**సముద్రతీర నగరం విశాఖపట్నం మరోసారి జాతీయ, అంతర్జాతీయ వేదికగా నిలవబో తోంది. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న 30వ సిఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు%-%2025 కోసం రాష్ట్ర ప్రభుత్వం, సిఐఐ విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది ఈ ప్రతిష్టాత్మక సదస్సు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాల మైదా నంలో ఘనంగా జరగనుంది. ప్రధాన వేదికగా ఆంధ్రప్రదేశ్ పావిలియన్ ప్లీనరీ హాల్%-%5 ను తీర్చిదిద్దగా, అనుబంధంగా పలు కాన్ఫరెన్స్ హాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు.

**ప్రారంభోత్సవం ఘనంగా**

నవంబర్ 14వ తేదీ ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు సదస్సు ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథి గా హాజరుకానుండగా, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొంటారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామాత్యుడు పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగాలు చేయనున్నారు.ఈ సంద ర్భంగా కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మో హన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొననున్నారు.ప్రారంభోత్సవం అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి 11.45 వరకు ఓపెనింగ్ ప్లీనరీ సెషన్ జరగనుంది. ఇందులో కూడా పియూష్ గోయల్, చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. అనంతరం సాయంత్రం వరకు పలు థీమ్ సెషన్లు, చర్చా వేదికలు కొనసాగుతాయి.

**ముగింపు సమావేశం నవంబర్ 15న**

రెండవ రోజు నవంబర్ 15వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు వివిధ ప్లీనరీ హాళ్లలో సదస్సు చర్చలు కొనసాగుతాయి.సాయంత్రం 5 గంటల నుంచి 5.45 వరకు వాలెడిక్టరీ సెషన్ ఆంధ్రప్రదేశ్ పావిలియన్ హాల్%-%5లో జరుగుతుంది.

ఈ సమావేశానికి కూడా కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా హాజరవుతారు. సిఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె. యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్మన్ ఆర్. దినేష్ తదితరులు పాల్గొననున్నారు.

**భారీ ఎంఓయూల సంతకాలు**

సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలతో భారీ స్థాయిలో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది.ఇప్పటికే నవంబర్ 13న పరిశ్రమల శాఖ 9, ఐఅండ్ఐ 3, ఆహారశుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సిఆర్డిఏ 8 ఎంఓయూలు కుదుర్చుకుంది.నవంబర్ 14న సాయంత్రం 6.30 నుంచి 7.30 వరకు పరిశ్రమ ల శాఖ 14, ఐఅండ్ఐ 15, ఆహారశుద్ధి శాఖ 6, ఇంధన శాఖ 21 ఎంఓయూలు,అలాగే నవంబర్ 15న మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 మధ్య పరిశ్రమల శాఖ 27, పర్యాటక శాఖ 21, ఐటీ శాఖ 7, చేనేత శాఖ 2 అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనున్నాయి.

**విశాఖలో ఎపి బ్రాండింగ్ మెరుపులు**

సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని ప్రధాన నగరాలు ు ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖ పట్నం, విజయవాడలో హోర్డింగులు, డిజిటల్ డిస్ప్లేలను ఏర్పాటు చేసింది.విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ, ముఖ్య కూడళ్లు, మార్గాలు మొత్తం సిఐఐ సదస్సు వాతావరణంలో మెరిసిపోతున్నాయి.

**పర్యాటక, పారిశ్రామిక ఉత్సాహా నికి కేంద్రబిందువు విశాఖ**

రెండు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సు రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధికి, విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు దారితీయనుంది. విశాఖ నగరం మళ్లీ ఒకసారి భారత పారిశ్రామిక శక్తి కేంద్రంగా నిలుస్తుందనే నమ్మకం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# గొడుగు మామిడి రోడ్డుకు శంకుస్థాపనలు తప్ప పనులు చేయరా?

**అద్వాన స్థితిలో రోడ్డు- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని గొడుగుమామిడి గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగవరం నుండి గొడుగుమామిడి వరకు ఉన్న రహదారిపై ఐదు సంవత్సరాల క్రితం కేవలం కంకర వేయడమే జరిగి, అప్పటి నుంచి తారు రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఫలితంగా రోడ్డు గుంతలు, మట్టి, రాళ్లతో నిండిపోయి ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు, ఇతర వాహనాలు నడపడం కష్టంగా మారింది. లింగవరం%-%పిప్పలదొడ్డి మధ్యలో ఉన్న కాలువ వద్ద వాహనాలు జారి పడే ప్రమాదం మరింత పెరిగింది. గొడుగుమామిడి గ్రామం దగ్గర వర్షాల కారణంగా పెద్ద గోతులు ఏర్పడి రాకపోకలు పూర్తిగా అడ్డంకి కలిగిస్తున్నాయి. స్థానిక ప్రజలు మాట్లాడుతూ "అధికారులు గత కొన్నేళ్లుగా నిధులు మంజూరయ్యాయని, త్వరలో రోడ్డు పనులు ప్రారంభమవుతాయని చెబుతూనే ఉన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క అంగుళం పనీ జరగలేదు. శంకుస్థాపనలతోనే పనులు ఆగిపోతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నాయకులు రోడ్డు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చినా, ఎన్నికలు పూర్తయిన తరువాత ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల కష్టాలను గుర్తించి రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలని పేసా కమిటీ సభ్యులు సిందేరి కర్రయ్య, సిందేరి రాజు బాబు, గొడుగుమామిడి యువత పాంగి శ్రీను, పాంగి దినేష్, సిందేరి జాన్ డేవిడ్ తదితరులు డిమాండ్ చేశారు.



# యజమానులకు డ్రైవర్లకు రహదారి నియమ నిబంధలనుకొరకు మార్గదర్శకాలను : డి టి సి.



**మాధవధార, పెన్ పవర్. నవంబర్ 13.:** ఆటోరిక్షా లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు. అదేవిధంగా స్కూల్ పిల్లలను ఆరుగురుకి మించి తీసుకెళ్లకూడదు. నిసేధించిన వస్తువులు ఆటోరిక్షా మరియు అన్ని ప్రజారవాణా వాహనాలలో తీసుకోనివెళ్ళరాదు అని తెలియజేశారు. అదేవిధంగా సి సి బస్సులో మరియు అల్ ఇండియా టూరిస్ట్ బస్సు లలో అత్యవసర ద్వారానికి అడ్డంగా బ్లైర్ లు మరియు లగేజిలు ఉంచరాదు. విశాఖపట్నం లో ఈ నెల 13, 14 మరియు 15 వ తేదిలలో 30వ పార్టనర్ షిప్ సమ్మిట్-2025 జరుగుతుంది. ఐందుమూలంగా వాహన యజమానులకు మరియు డ్రైవర్లకు చేయు విజ్ఞప్తి ఏమనగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా వాహనములను నడపవలెను. పోలీస్ మరియు రవాణాశాఖ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ రహదారి నియమ నిబంధలను పాటించవలెను మరియు మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపరాదు. వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను (ఇన్సురెన్సు, కాలుష్య పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, టాక్స్ మరియు పర్మిట్ ) కలిగి ఉండాలని తెలియజేశారు.

# తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న





**విశాఖ పెన్ పవర్ నవంబర్ 13**
40వఆఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నవంబర్ 10 నుండి నవంబర్ 14, 2025 వరకు ఎస్3 స్పోర్ట్స్ అరేనా, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నంలో జరుగుతోంది. దేశవ్యాప్తంగా 14 తపాలా సర్కిళ్ల నుండి ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.
మిక్స్ డ్ డబుల్స్ మరియు మహిళల డబుల్స్ ఈవెంట్లలో ఉత్కంఠభరితమైన జట్టు మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనలు కనబరిచారు.
పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్:
పశ్చిమ బెంగాల్కు చెందిన ఆకాశ్‌నాథ్ గుజరాతకు చెందిన భూమిన్ ను (4-0) తేడాతో ఓడించాడు.
పశ్చిమ బెంగాల్కు చెందిన కౌశిక్ పుఖాన్ తమిళనాడుకు చెందిన %ఉ% రాజ్ కుమార్ ను (4-1) తేడాతో ఓడించాడు.
అస్సాంలోని ఎల్. సయాద్ హుస్సైన్ పంజాబ్కు చెందిన సనిల్ సిక్రీ పై (4-0) తేడాతో విజయం సాధించాడు.
తెలంగాణకు చెందిన పవన్కుమార్ రాజస్థాన్కు చెందిన చెందేష్ మెహతా ను (4-0) తేడాతో ఓడించాడు.
మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ లో:
ఆంధ్రప్రదేశకు చెందిన సైలు నూర్ బాషా తెలంగాణకు చెందిన అనుపరుత్ ను (4-0) తేడాతో ఓడించింది.
తమిళనాడుకు చెందిన అభినవ్ రమేష్ పశ్చిమ బెంగాల్కు చెందిన సంగీత ను (4-0) తేడాతో ఓడించింది.
పశ్చిమ బెంగాల్కు చెందిన పౌలామి దాస్ పంజాబ్కు చెందిన రంజ్ ను (4-0) తేడాతో ఓడించింది.
పశ్చిమ బెంగాల్కు చెందిన సయాని బోస్ సోనల్ జోషీ ను (4-0) తేడాతో ఓడించింది.
వెటరన్ ఫైనల్స్లో :
తమిళనాడుకు చెందిన జె రాజ్కుమార్ తెలంగాణకు చెందిన జి. రమేష్కుమార్ పై (3-0) తేడాతో విజయం సాధించాడు.
పురుషుల డబుల్స్ ఫైనల్స్:
పశ్చిమ బెంగాల్కు చెందిన ఆకాశ్నాథ్ మరియు సౌరవ్ తెలంగాణకు చెందిన ఉమేష్ మరియు పవన్ పై (3-0) తేడాతో విజయం సాధించారు.
మహిళల డబుల్స్ ఫైనల్స్లో
పశ్చిమ బెంగాల్కు చెందిన సయాని మరియు సంగీత ఆంధ్రప్రదేశకు చెందిన సైలు నూర్ బాషా మరియు శ్రీలక్ష్మి పై (3-1) తేడాతో విజయం సాధించారు.
మిక్స్ డబుల్స్ ఫైనల్స్:
గుజరాత్ కు చెందిన వి.బి. వాలా మరియు ఉష్య గోయల్ పశ్చిమ బెంగాల్కు చెందిన పౌలామి దాస్ మరియు ఆకాశ్ పై (3-2) తేడాతో
విజయం సాధించారు.
ఈ టోర్నమెంట్ నవంబర్ 14, 2025న ఫైనల్స్ మరియు వాలెడిక్టరీ కార్యక్రమంతో ముగియనుంది.

# శబరిమల 2 అయ్యప్ప స్వామి ఆలయ రోడ్డు జంగిల్ క్లియరెన్స్ ప్రారంభం



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 13**
మండలంలోని కొయ్యూరు గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న శబరిమల 2 శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంకు చేరుకునే రహదారి పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణానికి మెటీరియల్ సులభంగా చేరుకునేందుకు అవసరమైన మట్టి రహదారికి మార్గం కోసం జంగిల్ క్లియరెన్స్ (అడవి శుభ్రపరిచే పనులు) గురువారం ప్రారంభమయ్యాయి.సుమారు 6 అడుగుల వెడల్పుతో, 3 కిలోమీటర్లు పొడవు ఉన్న రహదారి కోసం పొదలు, తుప్పలు దొంకలు అదవి గడ్డి వంటి అడ్డంకులను తొలగిస్తూ ట్రస్ట్ సభ్యులు, చేస్తున్నారు.
శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ ధనకొండ ఎస్.ఎస్.ఎన్.వి. సత్యనారాయణమూర్తి (శివాలయం పంతులు )మాట్లాడుతూ...
"అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం వేగవంతంగా సాగేందుకు రహదారి అత్యవసరం. భక్తులు, గ్రామస్థుల సహకారంతో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించాం. త్వరలో మట్టి రోడ్డుపూర్తవుతుందిఅని తెలిపారు.
ఆలయ నిర్మాణానికి మొత్తం రూ.2.5 కోట్ల అంచనా ఉండగా, భక్తుల సహకారంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. రహదారి పనులు పూర్తయిన వెంటనే భవిష్యత్తులో కాంపౌండ్ వాల్, గర్భ గుడి నిర్మాణం, గోపురం పనులు ప్రారంభించనున్నారు.
గ్రామస్థులు ఈ అభివృద్ధిని స్వాగతిస్తూ, ఈ పవిత్ర యజ్ఞంలో గ్రామస్తులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదలకు ఇళ్ల నిర్మాణ సర్వే గడువు ఈనెల 30వ తేదీ వరకు పొడిగింపు

**జీకే వీధి టీడీపీ మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 13:** గూడెం కొత్త వీధి మండలంలోని 16 పంచాయతీల మారుమూల ఆదివాసి, గిరిజన గ్రామీణ పేద కుటుంబాలకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా గృహాలను మంజూరు చేయాలన్న దృఢ సంకల్పంతో కీలక నిర్ణయాలు తీసుకున్నాయని టీడీపీ మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు తెలిపారు.ఇళ్ల లేని పేద ప్రజలకు మరల గృహాలు మంజూరు చేయడం కోసం జరుగుతున్న సర్వే గడువు ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించబడిందని ఆయన తెలిపారు. ప్రతి అర్హ లబ్దిదారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సర్వేలో తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు .కొండలరావు మాట్లాడుతూ ı గతంలో మంజూరైన గృహాలకు గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని, 2016%-%18 సంవత్సరాల ఎన్టీఆర్ గృహాలు, అలాగే గత వైసీపీ పాలనలో మంజూరైన గ్రామీణ ఆవాస యోజన గృహాలు బిల్లుల సమస్యతో నిలిచిపోయాయని తెలిపారు. "గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. బిల్లులు లేక నిలిచిపోయిన గృహాలకు తిరిగి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి," అని ఆయన కోరారు.ఇదే సందర్భంలో కొందరు మధ్యవర్తులు "ఇళ్లు ఇప్పిస్తామని, జియో ట్యాగింగ్ చేస్తామని" మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని హెచ్చరిస్తూ, "ఇలాంటి దొంగల మూఠాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని మండల అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.అలాగే సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి గ్రామానికి వెళ్లి సర్వేను పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పథకాల ఫలాలు నిజమైన పేదలకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆయన అభిలషించారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నుముక్క -పల్లా





**గాజువాక పెన్ పవర్ ,నవంబర్ 13**
అస్తిత్వ కోల్పోతున్న వైకాపా పార్టీ. విష ప్రచారతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వైకాపా పార్టీని తిప్పి కొట్టండని పల్లా పిలుపు నిచ్చారు .
తెలుగుదేశం పార్టీలో వున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా వుంటాదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవం కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ జండాను పల్లా శ్రీనివాసరావు ఎగారవేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ పార్టీలో నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు తన అభినందనలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తాదని హామీ ఇచ్చారు. విశాఖ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విశాఖ నగరాన్ని ప్రపంచమంతా చూసేలా కోటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సంపద సృష్టించి నవ్యాంధ్రప్రదేశ్ని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్లడమే చంద్రబాబు యొక్క లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా పార్టీ విష ప్రచారాన్ని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైకాపా పార్టీని 11 సీట్లకి పరిమితం చేసిన బుద్ధి రాలేదని విమర్శించారు.కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాస్, ముల్లి ముత్యాల నాయుడు, పళ్ళ శ్రీనివాస్, నరసింహ పాత్రుడు, రాజాన రామారావు, నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ ఫోర్జ్ పెట్టుబడులకు ఏపీలో అవకాశాలు

**సీ.ఎం చంద్రబాబుతో వైస్ చైర్మన్ భేటీ**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13 :**ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, పర్యాటక రంగాల పెట్టుబడులపై భారత్ ఫోర్జ్ సంస్థ ఆసక్తి చూపిం ది. ఆ సంస్థ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధి అవకాశాలపై కీలక చర్చలు జరిగా యి.అమిత్ కల్యాణి ఏపీలో అధునాతన తయారీ యూనిట్లు నెలకొల్పేందుకు, పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గండికోట వద్ద రివర్ క్రూయిజ్ ప్రాజెక్టు చేపట్టాలన్న ప్రణాళికను ఆయన వెల్లడించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, తీరప్రాంత రాష్ట్రంగా ఏపీలో ఉన్న అనుకూల పరిస్థితులను వివరించారు. గండికోట, పాపికొండలు, అరకులోయ వంటి ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అరకు కాఫీ ఇప్పటికే గ్లోబల్ బ్రాండ్‌గా నిలిచిందని గుర్తుచేశారు.
ఈ భేటీ రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించే దిశగా దోహదం చేస్తుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# పర్యాటక రంగానికి కొత్త ఊపు - సిఐఐ సదస్సులో 98 ఎంఓయూలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13:**ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దూకుడు ప్రారంభిం చిందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విశాఖలో జరుగుతున్న సిఐఐ పార్ట నర్‌షిప్ సదస్సు 2025లో పర్యాటక రంగంలో 98 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు.ఇప్పటివరకు రూ.12 వేల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. సముద్రతీరాల్లో వెల్‌నెస్ సెంటర్లు, ఎకో టూ రిజం ప్రాజెక్టులు, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు.
నూతన పర్యాటక పాలసీ 2024-29 మరియు పారిశ్రామిక హెూదాతో రంగానికి ఊతం లభించిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## జి.మాడుగుల.గెమ్మేలి ప్రాథమిక కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్

* ఐదుగురికి సోకాజ్ నోటీసులు జారీ





**పెన్ పవర్.జి.మాడుగుల.అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్(13)** ముందుగా జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించగా ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరైన ఇద్దరు వైద్యాధికారులకు ఆరోగ్య విస్తరణ అధికారికి ఎల్ డి సి మరియు ఆరోగ్య పర్యవేక్షకురాలికి షోకాజ్ నోటీసులు జారీ చేసి ఒకరోజు జీతాన్ని నిలుపుదల చేసినట్టు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్ తెలిపారు. అలాగే మండల ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులకు సిబ్బంది అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.మండల పరిధిలో కాన్పులకు దగ్గరలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలను వారం రోజులు ముందుగా వెయిటింగ్ రూమ్ కి తరలించి సుఖప్రసవాలు జరిగేటట్టు వైద్యం అందించాలని సూచనలు చేశారు అనంతరం గేమ్మెలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మూమెంట్ రిజిస్టర్ ని పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్య అధికారులతో సిబ్బందితో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు.

## జీకే వీధి అభివృద్ధికి కృషి చేస్తున్న గిడ్డి ఈశ్వరికి జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అభినందనలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 13:** గూడెం కొత్త వీధి మండలంలోని 16 పంచాయతీల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరికి జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ తరఫున అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలీ కళ్యాణి ఆధ్వర్యంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సమావేశమై గిడ్డి ఈశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో రహదారి సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం, గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారం వంటి అంశాలలో ఆమె చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జి బాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జుర్ర వెంకటలక్ష్మి, జీకే వీధి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాకూరు వెంకటరమణ, అలాగే మండల టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు జి. మాడుగుల మండలం మద్దిగరువు గ్రామానికి చెందిన కిడారి రమేష్ పాల్గొన్నారు.

## ఉక్కునగరంలోని సృష్టి వరల్డ్ స్కూల్లో ఏటీఎల్ ఆడిటోరియం లో ప్రీ-చిల్డ్రన్స్ డే వేడుకలు



**కూర్మన్నపాలెం పెన్ పవర్ ,నవంబర్ 13**

ప్రీ–చిల్డ్రన్స్ డే వేడుకను సృష్టి కేర్‌నెస్ట్ – సరదా మరియు మెదడు అభివృద్ధి కార్యక్రమంను ప్రీ–ప్రైమరీ తరగతుల కోసం ఘనంగా నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో కేర్ అండ్ గ్రో వెబ్‌సైట్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

పీ. సుశీల రాణి – ఫౌండర్ %ఙ% డైరెక్టర్ , మేఘనా –ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హాజరయ్యారు.

కిరణ్ –ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్, పీ. ఎన్. వి. కె. సంతోష్ –చీఫ్ అకాడమిక్ హెడ్

రాధా –క్రియేటివ్ హెడ్, కోఆర్డినేటర్‌ల బృందం ఈ కార్యక్రమానికి విచ్చేసారు. వీరంతా తమ విలువైన హాజరుతో కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

యల్ కె జి ,యు కె జి మరియు 1వ తరగతి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి, ఐదు ముఖ్యమైన తొలి బాల్య నైపుణ్యాలపై ఆధారితమైన వినోదాత్మక క్రీడలు మరియు స్కిల్–బేస్డ్ క్రియాకలాపాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించారు.ఈ ఐదు నైపుణ్యాలు: కాగ్నిటివ్, మోటార్, సోషల్, ఎమోషనల్, లాంగ్వేజ్ డెవలప్మెంట్.

మొత్తం 48 మంది తల్లిదండ్రులను తమ పిల్లలతో కలిసి 60 కంటే ఎక్కువ బ్రెయిన్ డెవలప్మెంట్ కార్యకలాపాలను పూర్తి చేసినందుకు అభినందించి సత్కరించారు.

కార్యక్రమం వోటు ఆఫ్ థ్యాంక్స్, గ్రూప్ ఫోటో, మరియు తల్లిదండ్రుల అనుభవాలతో ముగిసింది.

ఈ వేడుక శ్రీష్టి కుటుంబానికి మరో గర్వకారణమైన మైలురాయిగా నిలిచిందని స్కూల్ యాజమాన్యం .

# స్వాతంత్ర్య సమరయోధుడు మాగ కిర్సాని ని ప్రభుత్వం గుర్తించాలి

జన్ జాతీ గౌరవ్ దివస్ సందర్భంగా ఫ్రీడమ్ ఫైటర్ మాగ వారసులను గుర్తించాలి.

భగవాన్ బిర్స ముండా 150 జయంతి సందర్భంగా గిరిజనుల ఆత్మగౌరవ పోరాటానికి చిహ్నంగా నిలిచిన మాగ కిర్సానికి ప్రభుత్వం గుర్తించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి.

స్వాతంత్ర్య సమరయోధుడు మాగ కిర్సాని కొరకు పెన్ పవర్ పత్రికలో ప్రత్యేక కథనం.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 13.**

భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడానికి స్వాతంత్ర్య సమరయోధులు విస్తృత వర్గాలకు చెందినవారు అనేక పద్ధతుల ద్వారా స్వాతంత్ర్య సంగ్రమంలో పాల్గొన్నారు. సుమారు 2 శతబ్దాల బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడానికి ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. కొందరు బ్రిటిష్ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి పలుమార్లు జైలు పాలయ్యారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి ప్రముఖ నాయకులు ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. అయితే ఆదివాసి గిరిజన ప్రాంతంలో బ్రిటిష్ సైనిక అధికారులు గిరిజనులపై కొనసాగిస్తున్న బానిసత్వాన్ని, వెట్టిచాకిరిని, బ్రిటిష్ అధికారుల పెతనానికి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగించిన విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు, మల్లు దొర, గంటం దొర, మర్రికామయ్య వంటి అనేకమంది వెలుగులోకి వచ్చినప్పటికీ వారి ఆధ్వర్యంలో పనిచేసి, అణగారిన వర్గాల కొరకు పోరాడి, బ్రిటిషర్ల దురాగతలపై, నిర్బంధ వ్యవస్థలపై తిరుగుబాటుకు ప్రతిగా జైలు జీవితం గడిపిన స్వాతంత్ర్య సమరయోధుడు వెలుగులోకి రాక, ప్రభుత్వం గుర్తించకపోక కనుమరుగైన పరిస్థితులో జన్ జాతీయ దివాస్ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా పెన్ పవర్ పత్రిక స్వాతంత్ర్య సమరయోధుడు మాగ కిర్సానికు వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేసింది.

1922 సంవత్సరంలో చింతపల్లి, కృష్ణ దేవిపేట, రాజహెూమంగి పోలీస్ స్టేషన్ లపై విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన దాడుల గిరిజన దళంలో మాగ కిర్సాని ఒకరని కుటుంబ సభ్యులు తెలిపిన నేపథ్యంలో పెన్ పవర్ రిపోర్టర్ గ్రామంలో పర్యటించి స్వాతంత్ర్య సంగ్రామంలో మాగ కిర్సాని పాత్ర పై చారిత్రకమైన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది.

**ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయితీ లబ్బూరు గ్రామంలో మాగ కిర్సాని కుటుంబ సభ్యులు, వారసులు నివాసమున్నారు.**

పెన్ పవర్ పత్రిక ప్రతినిధికు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంచంగిపుట్టు మండలంలో గల అల్లంగిపడ గ్రామం మాగ కీర్సాని జన్మస్థలం. ఆ గ్రామంలోని పుట్టి పెరిగి కాంగ్రెస్ నినాదంతో బ్రిటిషర్లు గిరిజనులకు చేసే నిర్బంధంపై, దురాగతలపై, ఆంగ్లేయులకు తొత్తులుగా వ్యవహరించే అధికారులపై తిరుగుబాటును పూనుకున్నారు. ప్రస్తుత ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుండి కొంతమంది దళాలుగా ఏర్పడి ఆంగ్లేయుల ఆటలు సాగకుండా అడ్డుకున్నారు. గిరిజన ప్రాంతంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, మల్లు దొర, గంటం దొర, మరి కామయ్య వంటి స్వాతంత్ర్య పోరాట యోధులతో కలిసి బ్రిటిష్ సైనికులపై తిరుగుబాటుకు ముందుకు సాగారు. భారతదేశ ప్రజలకు స్వాతంత్ర్యం తెచ్చే క్రమంలో ఆయన పొందిన శిక్షలు అనేకం. కుటుంబాన్ని సైతం విడిచిపెట్టి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, గిరిజనుల హక్కుల కోసం అటవీ చట్టాలకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఉద్యమాన్ని చేపట్టారు. 1920 సం నుంచి రెండు మూడు దశాబ్దాల పాటు గిరిజన ప్రాంతంలో బ్రిటిష్ దురాగతల నుండి విడిపించుటకు కంకణం కట్టుకున్నారు. గిరిజనుల దయానియా దుర్భారస్థితి, బానిస బ్రతుకులు, మహిళలపై బ్రిటిష్ అధికారుల లైంగిక వేధింపులు చూసే మాగ కిర్సానికి స్వాతంత్ర్య పోరాటానికి పురికొల్పిందని ఆయన వారసులు పేర్కొన్నారు.

**గిరిజనుల అణచివేతలపై పోరాడాలని అనేకమందిని సమకూర్చి గిరిజన ప్రాంతంలో గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని ముందుకు సాగించారు.**

1922 సంవత్సరంలో చింతపల్లి పరిధిలో పలు పోలీస్ స్టేషన్లపై దాడులు చేసిన గిరిజన దళంలో సభ్యులుగా ఉండటంతో మాగ కిర్సాని కు పోలీసుల గాలింపులు అధికమయ్యాయి. బ్రిటిషర్ల గాలింపులు నేపథ్యంలో గిరిజన ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో అజ్ఞాతంలో ఉంటూ కొండలో గుహలో తల దాచుకుంటూ, అడవుల్లో ప్రత్యేక స్థావరాలను ఏర్పాటు చేసుకుని బ్రిటిషర్లపై పోరాటం కొనసాగించాడు. ఆజ్ఞాతంలో ఉంటూ ఆయన తలదాచుకొనే క్రమంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో, ప్రస్తుత ముంచంగిపుట్టు మండలంలోగల వల్లయిబీరు గ్రామంలో ఉండగా బ్రిటిష్ సైనికులు గ్రామంలో చొరబడి మాగ కిర్సానిపై దాడి చేసి బంధించారు. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో మాగ కిర్సాని తన చేతిలో ఉన్న గొడ్డలితో బ్రిటిష్ వాని చేతులపై నరికాడు. వల్లయిబీరు గ్రామము నుంచి ఆయనకు జైలుకు తరలించారు.

మాగ కిర్సాని జైలు పాలవడంతో కుటుంబ సభ్యులను లబ్బూరు గ్రామంలో గల తమ బంధువులు చేరదీశారు. ఆయన జైలు శిక్ష అనంతరం తమ బంధువుల ఊరి లబ్బూరులోనే తమ శేషజీవితాన్ని గడిపారు. జైలు శిక్ష అనంతరం తమ పోరాటాన్ని విడిచిపెట్టక లబ్బూరు గ్రామం నుండే బ్రిటిషర్లపై పోరాటం కొనసాగించాడు. ఈ క్రమంలో మరల పోలీసుల గాలింపులు మొదలయ్యాయి. పోలీసులు గాలించే సమయంలో లబ్బూరు గ్రామంలో మూడు, నాలుగు పెద్ద పెద్ద సోరంగాలు ఏర్పాటు చేసుకొని వాటి లోపల దాక్కునే వారని కుటుంబ సభ్యులు తెలిపారు. లబ్బూరు గ్రామంలోనే ఆయన వారసులు ఉన్నారు. స్వాతంత్ర్యం అనంతరం శేషజీవితాన్ని గడిపి వృద్ధాప్యంలో ఆయన మరణించారు.

భారత స్వాతంత్ర్యం అనంతరం 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాగ కిర్సాని పేరిట భారత ప్రభుత్వం శిలాఫలకాని మంజూరు చేసింది.

లబ్బూరులో మాగ కిర్సాని కుటుంబసభ్యులు, గ్రామస్తులు పెన్ పవర్ ప్రతినిధికు తెలిపిన వివరాల ప్రకారం.. మాగా కిర్సాని జన్మస్థలమైన అల్లంగిపడ గ్రామంలో పర్యటించి ఆ గ్రామంలో ఉన్న మాగ కిర్సాని కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు సంప్రదించగా.. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మాగ కిర్సాని అల్లంగిపడలోనే జన్మించారని, తమ గ్రామము నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ సైనికులు గాలింపు నేపథ్యంలో సమీప గ్రామమైన వల్లాయిబీరులో తలదాచుకున్నరని, అక్కడ పోలీసులు ఆయనను అరెస్టు చేసినట్లు కుటుంబ సభ్యుడు మొస్యా పేర్కొన్నారు. దీంతో వాస్తవ పరిస్థితులు తెలుసుకొనేందుకు వల్లయిబీరు గ్రామంలో పర్యటించగా..

వల్లాయిబీరు గ్రామస్తులు పెన్ పవర్ పాత్రికేయునీతో మాట్లాడుతూ.. మాగ కిర్సాని తమ గ్రామంలో తలదాచుకున్నారని, ఆయనకు పోలీసులు అరెస్టు చేసి ఇక్కడ నుండి తీసుకువెళ్లిన సంఘటన వాస్తవమేనని, మాగ కిర్సానికు పట్టుకున్న స్థలాన్ని సైతం వారు గ్రామస్తులు చూపించారు.

తదనంతరం లబ్బూరు గ్రామంలో గల మాగ వారసులు కిరసాని రామదాసు, కిరసాని జీనబందు, కిరసాని పద్మనాభం, కిరసాని లైకొన్ లను పెన్ పవర్ పత్రిక ప్రతినిధి సంప్రదించగా మాగ వారసులు తెలిపిన వివరాలు ప్రకారం..

మాగ కిర్సాని స్వాతంత్ర్య పోరాటానికి నిదర్శనంగా ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆయన శిలాఫలకాని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబముగా తమలను గుర్తించాలని, మాగ కిర్సాని విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అల్లంగిపడలో మాగ కిర్సాని జన్మస్థలం, వల్లయిబీరులో ఆయనకు పోలీసులు అరెస్ట్ చేసిన స్థలం, జైలు జీవితం అనంతరం తన చివరి జీవితాన్ని గడిపి మరణించిన లబ్బూరు గ్రామం, ఆయన శిలాఫలకాన్ని ఏర్పాటు చేసిన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణములను పర్యటించి స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన పాత్ర పై పెన్ పవర్ పత్రిక అనేక విషయాలను వెలికి తీసింది. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జన్ జాతీ దివాస్ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు మాగ కిర్సాని కుటుంబానికి ప్రభుత్వం గుర్తించాలని పెన్ పవర్ పత్రిక తరఫున కోరుతున్నాం.



## వి.చెరపల్లి, కొత్తపాలెం గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల పంచాయతీ పరిధిలోని వి.చెరపల్లి మరియు కొత్తపాలెం గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ చర్యలు ప్రారంభించింది.గ్రామ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ వనపల కాసులమ్మ సూచనలతో మంచినీటి సరఫరా వ్యవస్థకు మరమ్మత్తు పనులు చేపట్టారు. చేరపల్లి గ్రామంలో పైప్‌లైన్‌లను మరమ్మత్తు చేయగా, కొత్తపాలెం గ్రామంలో కొత్త మోటార్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వనపల రాజేష్, స్థానిక ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ మాస్టారు, సిహెచ్ అప్పారావు, గ్రామస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడుల హోరా!





- 4 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుతో
- హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- అనకాపల్లిలో టాయ్ పార్క్, రామాయపట్నంలో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ప్రణాళిక

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13** :ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో మరో మైలురాయి నెలకొంది. గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పలు అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయి.

హీరో గ్రూప్‌కు చెందిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో రూ.15 వేల కోట్ల విలువైన అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4 గిగావాట్ల పునరు ద్ధరణ శక్తి ఉత్పత్తి చేయనున్నారు.

అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో సౌర మరియు వాయు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ప్రకటించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ప్రాజెక్టు రాష్ట్ర గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు నూతన దిశా నిర్దేశం చేస్తుంది. హైబ్రిడ్ సొల్యూషన్స్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తాం" అని అన్నారు.

రాష్ట్రంలో ప్రత్యేక గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని కూడా సీఎం సూచించారు.

అదే విధంగా, స్వీడన్‌కు చెందిన ప్రముఖ ఫర్నిచర్ తయారీ సంస్థ జూల్ గ్రూప్ రామాయ పట్నం పోర్టు వద్ద రూ.300 కోట్లతో ఫర్నిచర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఆ సంస్థ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రిని కలసి ప్రాజెక్టు వివరాలు తెలియజేశారు.ఈ యూనిట్‌లో నార్వే, స్వీడన్‌ల నుంచి దిగుమతి చేసుకునే దుంగలతో డోర్లు, విండోలు, ప్రీ-ఫాబ్రికేటెడ్ ఇళ్లు తయారు చేయనున్నట్లు తెలిపారు.

దీనిపై సీఎం స్పందిస్తూ, రామాయపట్నం సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేయాలని పరిశీలించమని అధికారులను ఆదేశించారు.ఇక మరో వైపు, ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ కూడా రాష్ట్రంలో అడుగుపెట్టనుంది. ఆ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రణాళికను వివరించారు.చైనా తరహా ఆటబొమ్మల ఎకోసి స్టం అభివృద్ధి చేయాలని, తయారీ రంగంలో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో పరిశ్రమలు, ఉపాధి, సుస్థిర విద్యుత్ ఉత్పత్త కలగలిపి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఘనంగా ప్రమాణ స్వీకారం ఉత్సవం





- ప్రతి ఇంట్లో,ప్రతి గుండెల్లో పసుపు జెండా ఎగరాలి.
- పార్టీ బలోపేతానికై ప్రతి కార్యకర్త నిస్ఫూర్తితో పనిచేయాలి.
- సమస్యలు పరిష్కార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 13 పెన్ పవర్.**

కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం లో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పసుపుమయంతో పండగ వాతావరణం

ప్రతి ఇంటిపై పసుపు జెండా ఎగరాలి

తెలుగుదేశం పార్టీ బలోపేతము,రాబోయే స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు మరియు ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మండల,క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం ప్రభుత్వ విప్ %ు% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎల్విన్ పేట కూడలిలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎల్విన్ పేట కూడలి నుండి బి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు.అక్కడ ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్టీ ఎంతో నమ్మకంతో ప్రజాస్వామ్యబద్ధంగా కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని.పార్టీ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా,ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని.ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అప్పుడే ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే విజయం సాధించే అవకాశం ఉందని చెప్పారు.ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిపైన పసుపు జెండా ఎగిరేలా కృషి చేయాలని.రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి గెలుపుకి తోడ్పడాలని అప్పుడే పూర్తిస్థాయిలో మనము విజయవంతం చేసినట్టు అని అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్,ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి,రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య,రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కెన మధుసూదన్ రావు,రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ %ు% కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ శేఖర్ పాత్రుడు,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో,టి.ఎ.సి సభ్యులు నందివాడ కృష్ణబాబు,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మారడాన తవిటి నాయుడు,సీనియర్ నాయకులు నంగిరెడ్డి మధుసూదనరావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,నియోజకవర్గ రైతు అధ్యక్షులు,అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకటనాయుడు,గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ,రాష్ట తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు వావిలపల్లి దివాకర్,ఎపిటిసి కోట సుమన్,గుమ్మలక్ష్మీపురం,కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కె.వి.కొండయ్య, జోగి భుజంగరావు, మరడాన నారాయణ స్వామి నాయుడు,నాయకులు పాడి సుదర్శన్ రావు,సోములు మాస్టర్,బిడ్డికి తమ్మయ్య,దాసరి రామారావు,ఐదు మండలాలకు సంబంధించిన మండల కమిటీ సభ్యులు,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు,బూత్ ఇన్చార్జులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి.అంగరంగా శ్రీ వైభవ్ వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు



**మాధవదార, పెన్ పవర్. నవంబర్ 13,:** మురళీనగర్ లో ఎన్ జి జి ఓ ఎస్ కాలనీ నందు కప్పరాడ విశాఖపట్నం లో కొలువుదీరిన శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం లో 14-11-2025 నా శుక్రవారం నుంచి 16-11-2025 ఆదివారం వరకు శ్రీవారి పవిత్రో త్సవాలను నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వ హణాధికారి ప్రసాదరావు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి స్వామివారి కీ సుప్రభాత సేవ, అర్చన, బాలభోగ నివేదన, మంగళస్నానం తీర్థ గోష్టి, అగ్ని ప్రతిష్ట వంటి పూజాది కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఆరు గంటలకు అంకురార్పణ, మంగళహారతి కార్యక్రమాలను చేపడతామన్నారు. శనివారం అనగా 15 -11-2025 నా ప్రాతఃకాలాన అర్చన అనంతరం 9 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు జరుపుతామన్నారు.

అదే రోజు భక్తుల కొరకు అన్నసంతర్పణ కార్యక్రమం కూడా జరుగును.కావున భక్తులందరూ విచ్చేసి దేవుని యొక్క ఆశీస్సులు పొందాలని ఆశిస్తున్నాం. భక్తులకు 14 ,15, 16 ఈ మూడు రోజులు వైభవ్ వేంకటేశ్వరస్వామి యొక్క పవిత్రోత్సవాలు సందర్భంగా ముందస్తుగా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఈవో బండార్ ప్రసాద్ తెలియజేశారు

# ఆటోలు వేగంగా నడపకండి, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు



సీలేరు ఎస్సై ఎండి యాసిన్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దారకొండ, సీలేరు ప్రాంతాల్లో తిరిగే ఆటో డ్రైవర్లతో సీలేరు ఎస్సై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎండి.యాసిన్ మాట్లాడుతూ, ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, వాహనాలను వేగంగా నడపరాదని డ్రైవర్లకు సూచించారు. అలాగే, ప్రతి డ్రైవర్ వద్ద డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉండేలా చూడాలని అన్నారు.అక్రమంగా గంజాయి రవాణా చేయవద్దు, మద్యం సేవించి వాహనం నడపకూడదు వంటి మార్గదర్శకాలను కూడా ఎస్ఐ యాసిన్ గుర్తుచేశారు.

# 86 వార్డ్ టిడిపి నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో నల్లూరు



**గాజువాక : పెన్ పవర్ ,నవంబర్ 13**

టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో 86వ వార్డు నుంచి నూతన కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.గాజువాక శాసన సభ్యుడు , టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ,తనకి, తన వార్డు కార్యకర్తలకు నమ్మి పార్టీలో పదవలు ఇచ్చిన పల్లా శ్రీనివాస్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. 86వ వార్డులో ఉన్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు..కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ ,క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్ , వార్డు ఉపాధ్యక్షులు కొర్లాన రమేష్ , వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ రాయుడు నాగార్జున , వెంకటేష్ , తెలుగు యువత గాజువాక అధ్యక్షుడు మానాపురం గణపతి , సుబ్బయ్య , బొబ్బిలి శీను , తెలుగు మహిళ అధ్యక్షులు బుజ్జమ్మ , లక్ష్మణ్ , బొడ్డేపల్లి అప్పారావు , రాధా, బాలకృష్ణ,బూత్ కన్వీనర్లు నూక అప్పారావు,గోవింద్,భద్ర, సింహాద్రి, శివ, నాయుడు, పాలవెల్లి, మహిళా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకే.అగ్రహారం గ్రామంలో స్వామిత్వ గ్రామసభ...



**నాతవరం,పెన్ పవర్ (నవంబర్ 13):** మండల కేంద్రమైన నాతవరం శివారు గ్రామం ఏకే.అగ్రహారం గ్రామంలో గురువారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ కంఠాల్లో ఇళ్లు,స్థలాలు కలిగి ఉన్న అర్హులైన యాజమానులకు ప్రాపర్తీ కార్డులు జారీ చేసేందుకు స్వామిత్వ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించి అర్హులైన వారికి ప్రాపర్తీ కార్డులు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ సచివాలయం సర్వేయర్ విజయ్ జెడ్పీటీసీ కరక అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, పిఎసిఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం,టీడీపీ నాయకులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతారా%శీ%మ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.ద

# రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి కొత్త ఊపు

- కోరమండల్, బాలాజీ సంస్థల పెట్టుబడులు
- రూ.2,000 కోట్ల ఎరువుల తయారీ ప్రాజెక్ట్ రూ.1 కోటి విరాళం అన్నా క్యాంటీన్లకు





**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 13 :**రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి మరొక మైలురాయి గా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలియజేస్తూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

ఈ క్రమంలో మురుగప్ప గ్రూప్‌కి చెందిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిశారు. ప్రస్తుతం విశాఖపట్నం, కాకినాడల్లో ఉత్పత్తి యూనిట్లు నిర్వహిస్తున్న ఈ సంస్థ, రాష్ట్రంలో కొత్త ఎరు వుల తయారీ యూనిట్‌ను రూ.2,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయడానికి అంగీక రించింది.ఈ ఒప్పందం ముఖ్యమంత్రి సమక్షం లో రాష్ట్ర ప్రభుత్వం మరియు కోరమండల్ సంస్థ మధ్య కుదిరింది. గ్రీన్ అమోనియా, గ్రీన్ హైడ్రోజన్ తయారీ, ఎరువుల ఉత్పత్తి విస్తరణ, అగ్రిటెక్ రంగాల్లో కూడా పెట్టుబడులు పెట్టాలని కోరమండల్ సంస్థ నిర్ణయించింది.

మరోవైపు, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ సంస్థ ఛైర్మన్ ఎన్.కే. అగర్వాల్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫర్నిచర్ రంగంలో కలప ఆధారిత ఇంజినీర్డ్ ప్యానెల్ తయారీ యూనిట్ స్థాపనపై ఆయన చర్చించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ.1 కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.ముఖ్యమంత్రి ఈ సందర్భంలో మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రతి పెట్టుబడి విలువైనదే. పెట్టుబడిదారులకు అవసరమైన సదుపాయాలు, పారదర్శక విధానాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది" అని పేర్కొన్నారు.

# భూమి యాజమాని తెలియకుండానే భూ మార్పిడి.

**తహసీల్దార్ విచారణకు ఆదేశాలు.**

**అరకులోయ పెన్ పవర్ 13:**అరకులోయ మండలం సరభగూడ గ్రామానికి చెందిన  కొర్ర మధు తండ్రి కొర్ర సూరన్న పేరున్న భూమి మరో వ్యక్తి పేరుకు మార్చారని, ఆరోపిస్తూ తహసీల్దార్ కు గురువారం ఫిర్యాదు చేశారు.భూ యాజమాని తెలిపిన వివరాల ప్రకారం,ఖాతా నెం 179 , సర్వే నెం 441%జూ% తాను భూమి విక్రయం చేయకపోయినా, తన పేరున ఉన్న రికార్డులు ఎవరో మార్పు చేసినట్లు గమనించినట్లు తెలిపారు.ఫిర్యాదును స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత భూమిపై పూర్తి సర్వే నిర్వహించి, స్థల స్థితి పరిశీలనతో పాటు పత్రాల పరిశీలన జరిపి నిజానిజాలు వెలికితీస్తాం అని తెలిపారు.తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది త్వరలో ఆ భూమిని సందర్శించి సర్వే చేయనున్నట్లు తెలిపారు. భూమి యజమాని మాత్రం తక్షణమే తన పేరును రికార్డుల్లో తిరిగి చేర్చాలని,నకిలీ మార్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# భక్తి స్ఫూర్తిగా సాగర దుర్గా అమ్మవారి వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో సిరమ్మ





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 13 :**భీమిలి నియోజకవర్గంలోని పద్మనాభం మండలం, మద్ది గ్రామంలో గురువారం ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి ప్రథమ వార్షికో త్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త  మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నా రు.ఆలయ కమిటీ పెద్దలు సిరమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ పరమాత్మ నంద గిరి స్వామి, శ్రావణ చైతన్య నంద స్వామి ల ఆశీర్వాదం పొందారు.

ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, “కార్తీక మాసంలో శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి వార్షి కోత్సవం జరపడం ఎంతో పవిత్రమైన సందర్భం. అమ్మవారి కటాక్షాలు మద్ది గ్రామ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సాగర దుర్గా అమ్మ మహిమ అపారమైందని భక్తులు విశ్వసిస్తున్నారు, అని తెలిపారు. తద నంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమం లో సిరమ్మ స్వయంగా పాల్గొని భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

ఈ వేడుకలో పద్మనాభం ఎం.పీ.పి. కోటుభుక్త రాంబాబు, మద్ది సర్పంచ్ బుగత సత్యనారా యణ, ఆనందపురం మండల పార్టీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, స్థానిక నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు మరియు అనేకమంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దువ్వాడ పోలీస్ స్టేషన్  సి ఐ ఐ  సుమ్మిట్ -2025 సందర్భంగా దువ్వాడ సెక్టార్ 1 జంక్షన్ వద్ద  చెక్ పోస్ట్ ఏర్పాటు.






**కూర్మన్నపాలెం : పెన్ పవర్ నవంబర్ 13**

పారిశ్రామిక ప్రాంతం విశాఖ లో సి ఐ ఐ సుమ్మిట్ -2025 సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్న%శీ% , డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ , లా అండ్ ఆర్డర్ 2 , విశాఖపట్నం వారి ఉత్తర్వుల మేరకు, దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల , సబ్బవరం నుండి దువ్వాడ  వచ్చు రోడ్ లో, దువ్వాడ సెక్టార్ 1 జంక్షన్ వద్ద 24 %శ% 7 బోర్డర్ చెక్ పోస్ట్ ను  వై . శ్రీనివాసరావు, ఏ సి పి  సౌత్  సబ్ డివిజన్   సూచనలతో ఏర్పాటు చేసి, అన్ని వాహనములు ను తనిఖీ చేస్తూ, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలను కాపాడుతూ  దువ్వాడ పోలీస్ సిబ్బందిచే  3 షిఫ్టుల్లో తనిఖీ లు నిర్వహిస్తున్నారు.నగర  వాసులుతో  పోలీస్ సిబ్బంధి  పలు ప్రశంశలు  పొందడం  కొస మెరుపు .

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### జనసేన నర్సీపట్నం  ఇన్చార్జ్ సూర్యచంద్ర



**గొలుగొండ, పెన్ పవర్ (నవంబర్ 13) :**త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర పిలుపునిచ్చారు. గొలుగొండలో గురువారం మండల జనసేన అధ్యక్షులు గండెం దొరబాబు అధ్యక్షతన మండల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ కూటమిలోని పార్టీలు సమిష్టి ఆలోచనలతో ఒకే గళం వినిపించాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పతకాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. అలాగే జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోయిన చిరంజీవి, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, బుంగా రామకృష్ణ, పరవాడ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ, పర్యాటక రంగాల్లో విశాఖకు కొత్త భవిష్యత్ దిశ  సీ.ఎం చంద్రబాబు

**ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండర్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో ముఖ్యమంత్రి భేటీ**





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 13 :**విశాఖను రక్షణ పరిశ్రమలు, పర్యాటక రంగాలు కలిసిన సమగ్ర అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దడ మే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనడానికి విశాఖకు వచ్చిన సీఎం, ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాం డింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నా రు.ఈ భేటీలో నౌకాదళ కార్యకలాపాలు, రక్షణ రంగ విస్తరణ, స్వదేశీ నౌకా నిర్మాణంపై చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల దిశగా రాష్ట్రం రక్షణ రంగ స్టార్టప్‌లు, తయారీ సంస్థల ను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ విశాఖ నాలెడ్జ్ ఎకానమీ, రక్షణ సాంకేతికతలకు కేంద్రంగా ఎదుగుతోంది. అదే సమయంలో ఇది ప్రపంచ స్థాయి టూరిజం హబ్‌గా కూడా రూపుదిద్దు కుంటోంది అని అన్నారు.ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన, నావీ మ్యూజియంలు, రక్షణ అవగాహన కార్యక్రమాలపై కూడా సమావే శంలో చర్చ జరిగింది. నావీ చేపట్టే ప్రాజెక్టులకు అవసరమైన భూములను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు.

వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా రాష్ట్రం అందిస్తు న్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

# డీఈవో డౌనూరు వసతి గృహం తనిఖీ

### విద్యార్థి హాజరు 75 శాతం తగ్గకుండా చూడండి




**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 13:** మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ను అల్లూరి సీతారామరాజు జిల్లా ,జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలుసూచనలు సలహాలు అందించారు . విద్యార్థుల వ్యక్తిగత హాజరు 75 శాతం తగ్గకుండా చూడాలని లేకుంటే తల్లికి వందనం పథకానికి అనర్హులు అవుతారని అన్నారు.విద్యార్థుల విద్యా స్థాయిలు తగ్గకుండా వెనుకబడిన విద్యార్థులకు టి ఏ ఆర్ ఎల్ విధానంలో అదనపు తరగతులు బోధించాలన్నారు.లాంగ్ ఆబ్సెంట్ విద్యార్థులు లేకుండా చూడాలని అలాంటి విద్యార్థులు ఉంటే వెంటనే బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈయన వెంట జిల్లా ఏ ఎల్ ఎస్ ఓకుర్మారావు, ఎంఈఓ రాంబాబు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కోటి ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు జలుమూరి వెంకట గిరిబాబు,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

# శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం

**తోటగరువు గ్రామ శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘ నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక**



**విశాఖ తూర్పు, పెన్ పవర్, నవంబరు 13:** తూర్పు నియోజకవర్గం ఆరిలోవ తోట గరువు శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఇకపై  తోటగరువు గ్రామంలో జరిగే కార్యక్రమలు జరిపించుటకు గ్రామ పెద్దలు యువత మరియు ప్రజలందరి ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించారు.

శ్రీ మురళి కృష్ణ యాదవ సంఘ నూతన కమిటీ వివరాలు :

గౌరవాధ్యక్షులు : చిన్నారావు ,

గౌరవ సలహాదారులు 1 మొల్లి అప్పలనాయుడు.గౌరవ సలహాదారులు 2 ఒమ్మి కృష్ణ.  అధ్యక్షులు :మొల్లి అప్పలరాజు.ప్రదాన కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు. కోశాధికారి మొల్లి జగ్గారావు. ఆర్గనైజింగ్ కార్యదర్శి మొల్లి చిన్న.సహాయా కార్యదర్శి 1 : ఒమ్మి రాంబాబు.సహాయా కార్యదర్శి 2 మన్యాల వేంకట రమణ.ఉపాధ్యక్షులు1,ఒమ్మి రామారావు.ఉపాధ్యక్షులు 2 : ఒమ్మి వేంకట కృష్ణ.సహ కోశాధికారి ఒమ్మి గోవింద రాజు.సహా ఆర్గనైజింగ్ కార్యదర్శి పీతల వెంకటేష్. లను కమిటీ ఏపీ గ్రీన్ గా నియమించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# రెజ్లింగ్ పోటీల్లో  కొయ్యూరు గురుకుల కళాశాలకు బంగారు,రజిత పథకాల పంట.



**ప్రిన్సిపాల్  లక్ష్మణుడు , సిబ్బంది అభినందనలు.**

**కొయ్యూరు,పెన్ పవర్నవంబర్ 13**

ఏపిటిడబ్లూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి నందు నిర్వహించిన రెజ్లింగ్ విభాగంలో (కుస్తీ) రాష్ట్ర స్థాయిలో  విజయవాడ జడ్పిహెచ్ స్కూల్ లో నిర్వహించిన రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో కొయ్యూరు ఏపిటిడబ్లూ అర్. జూనియర్ కాలేజి కు బంగారు, రజిత పథకాల లభించినట్టు ప్రిన్సిపాల్ సి హెచ్ లక్ష్మణుడు తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 28 న విజయవాడ లో జరిపిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తమ కళాశాల నుంచి విధ్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వీటిలో రెజ్లింగ్ అండఆర్ -19 లో ,అండర్ -17, లలో జరిగిన పోటీల్లో కళాశాల నుంచి సి హెచ్ కార్తీక్, జి. దుర్గాప్రసాద్ లకు బంగారు, రజిత పథకాలు లభించినట్టు ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ సందర్భంగా  తమ కళాశాల నుంచి హాజరైన ఇద్దరు విద్యార్థులకు బంగారు, రజిత పథకాలు పొందటం పట్ల కళాశాల తరుపు నుండీ ప్రిన్సిపాల్ సి హెచ్ లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపాల్ సి హెచ్. అచ్చన్న, పి డి ఉదయ్, మరియూ సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.

# అనకాపల్లి జిల్లా ఎస్పీ నేతృత్వంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం







**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 13 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నేతృత్వంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సమీక్షలో ప్రధానంగా గత నెలలో నమోదైన నేరాల దర్యాప్తు పురోగతి, పెండింగ్ వారెంట్లు, తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులపై పర్యవేక్షణ, ఎన్డిపిఎస్, సైబర్ క్రైమ్, ఎస్సీ/ఎస్టి, పోక్సో, 304(బి) కేసులు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మొదలైన అంశాలపై సమగ్రంగా చర్చ జరిపారు.

**ఎస్పీ సూచనలు:**

కేసుల దర్యాప్తును సాక్షులు, ప్రత్యక్ష సాక్షులు, డాక్యుమెంటరీ మరియు సాంకేతిక ఆధారాలతో పటిష్టంగా నిర్వహించాలి. ఎన్డిపిఎస్ కేసుల పునరుద్ధరణకు, అరెస్ట్ అయిన నిందితులపై చార్జ్‌షీట్ వేయడం మరియు తప్పించి తిరుగుతున్న వారిని తక్షణమే అరెస్ట్ చేసి స్ప్రిట్ చార్జ్‌షీట్ వేయడం.

యుఐ (అన్ లా ఫుల్ యాక్టివిటీస్) కేసులు వేగవంతంగా ప్రాసెస్ చేయాలి. పేదల పై%-%కన్జూమర్ల పై కఠిన చర్యలు, ఆస్తి గుర్తింపు, ఆర్థిక దర్యాప్తు వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరగకూడదు.

గ్రేవ్ కేసులు: మృతదేహ పరిశీలనలు, ఫోరెన్సిక్ నివేదికలు, సాక్షుల వాంగ్మూలాల సేకరణలో ఆలస్యం లేకుండా ప్రతి కేసును ఫోకస్‌తో ముందుకు తీసుకెళ్ళాలి.

సైబర్ క్రైమ్: బాధితులకు వెంటనే స్పందించడం, డబ్బు ఫ్రీజ్‌చేయడం, 1930 హెల్ప్‌లైన్ ప్రచారాన్ని మరింత బలపరచడం.

112 ఎమర్జెన్సీ రెస్పాన్స్: సమయాన్ని మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఈ-చలాన్లు, ఓపెన్ డ్రింకింగ్ నియంత్రణ వంటి అమలు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పిజిఆర్ఎస్ కంప్లైంట్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి.

సంబంధిత కేసుల సిడి ఫైళ్ల సమీక్ష ద్వారా సమగ్ర పారదర్శక దర్యాప్తు కొనసాగించడం. ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసలు అందజేశారు.




ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, సబ్ డివిజన్ డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు సహా మొత్తం 44 మంది సిబ్బందికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ముఖ్యంగా అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు బెండి వెంకటరావు, ఆర్.మల్లికార్జున రావు, ఎల్.రేవతమ్మ, పి.అప్పల రాజు ముఖ్యంగా గుర్తింపు పొందారు. సమావేశంలో అదనపు ఎస్పీలు, సబ్ డివిజన్ డీఎస్పీలు, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ, లీగల్ అడ్వైజర్ మరియు ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం, అనకాపల్లి ఈ సమావేశం ద్వారా నేరాల నిరోధక చర్యలు మరింత బలోపేతం చేయడం, ప్రజా భద్రతను పెంపొందించడం లక్ష్యంగా చేసుకుంది.

# విశాఖ పెట్టుబడుల సదస్సు ప్రారంభానికి ముందే పెట్టుబడుల వర్షం!






- ఒక్క రోజులోనే రూ.3.65 లక్షల కోట్ల ఎంఓయూలు
- 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన రంగంలోనే రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు
- వేగమే వేదంగా సాధన: సీఎం చంద్రబాబు

**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 13 :**విశాఖలో జరుగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సదస్సు%-%2025కు ముందు రోజే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో చరిత్ర సృష్టించింది. కేవలం ఒక్క రోజులోనే ఐదు ప్రధాన రంగాల్లో 35 ఎంఓయూలు కుదుర్చుకుని రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మం దికి ఉద్యోగావకాశాలు సృష్టించే మార్గాన్ని ప్రభుత్వం ఏర్పరిచింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం నుంచి రాత్రివేళ వరకు వరుసగా 15కు పైగా సమావేశాలు నిర్వహించి, వివిధ దేశాల రాయబారులతో, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. తైవాన్, ఇటలీ, ఇతర దేశాల పెట్టుబడిదారులతో చర్చలు జరిపి, ఏపీకి పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు.

పెట్టుబడుల సాధనలో వేగమే వేదం పెట్టుబడులు ఆకర్షించడంలో వేగం కీలకం. ఏపీని నెంబర్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినే షన్‌గా తీర్చిదిద్దడమే మా ధ్యేయం," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రాష్ట్రం రూపొందిం చిన ఎనర్జీ పాలసీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినె స్ విధానాలు ఫలితాలిస్తున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీకి భూములు కేటాయించి, అనుమ తుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు.తాజా ఒప్పందాలతో గతంలో రాష్ట్రం విడిచి వెళ్లిన రీన్యూ పవర్ వంటి సంస్థలు తిరిగి ఏపీకి రావడం ముఖ్యమ ని సీఎం పేర్కొన్నారు. ఇది కూటమి ప్రభుత్వ పరిశ్రమా స్నేహపూర్వక విధానాల ఫలితం," అని ఆయన అన్నారు.

ప్రధాన రంగాల వారీగా పెట్టుబడు ల వివరాలు

ఇంధన రంగం:

ఈ విభాగం ఒక్కదానిలోనే రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏ బి సి క్లీన్టెక్, రీన్యూ పవర్, నవయుగ ఇంజనీరింగ్, చింతా గ్రీన్ ఎనర్జీ వంటి తొమ్మిది సంస్థలు మొత్తం 49,400 ఉద్యోగాలు కల్పించనున్నాయి.

పరిశ్రమలు-వాణిజ్య రంగం:

వైజాగ్ ప్రొఫైల్స్, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా, లారస్ ల్యాబ్స్, కోరమండల్ వంటి సంస్థలు రూ.52,143 కోట్ల పెట్టుబడులు పెట్టి 32,105 మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నాయి.

ఏపీ సీఆర్డీఏ ప్రాజెక్టులు:

మణిపాల్ గ్రూప్, బెర్జాయ, వివెన్స్ వంటి సంస్థలతో రూ.32,300 కోట్ల పెట్టుబడులు - 7,800 ఉద్యోగాలు.

ఐ అండ్ ఐ రంగం:

క్రౌన్ ఎల్ఎన్జీ, ఆర్సీఆర్టీ సంస్థలు రూ.12,255 కోట్ల పెట్టుబడులు పెట్టి 1,300 మందికి ఉద్యోగాలు కల్పించనున్నాయి.

ఫుడ్ ప్రాసెసింగ్:

ఐటీసీ ఫుడ్స్, గాద్రేజ్ అగ్రో వెట్, బిస్లరీ వంటి కంపెనీలు రూ.2,319 కోట్ల పెట్టుబడులతో 8,166 ఉద్యోగాలు సృష్టించనున్నాయి.

ఏపీ %-% పెట్టుబడుల కేంద్రం"

1000 కిలోమీటర్ల సముద్రతీరం, పోర్టులు, రైలు, రోడ్డు కనెక్టివిటీతో లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్రంగా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసె సింగ్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, స్పేస్ టెక్నాలజీ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయి, అని సీఎం అన్నారు.రాష్ట్రం నిర్వహిస్తున్న అన్నక్యాం టీన్లకు రూ.1 కోటి విరాళాన్ని బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది.

సదస్సు ప్రారంభానికి ముందే ఉత్సాహం

రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయ నే అంచనాల మధ్య, ముందురోజే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ప్రభుత్వాన్ని ఉత్సాహపరచింది.




# గోపాలపట్నంలో ఘనంగా టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారం

**పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి**

**ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 13 :** పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం టిడిపి కార్యాలయంలో మంగళవారం కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించగా, ప్రభుత్వ విప్ గణబాబు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. కమిటీలలో ఎంపికైన వార్డు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లకు గణబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువగా ఉండి, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ పునాదిలా ఉండాలి. సీఎం చంద్రబాబు సుస్పష్టమైన అభివృద్ధి దిశలో మనమంతా ఒక బృందంగా పనిచేయాలని గణబాబు అన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు పార్టీకి నలభై ఏళ్లుగా సేవలందిస్తున్న విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు నందవరపు సోములును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలతో అలంకరించిన కార్యాలయం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యకర్తలు పార్టీ నినాదాలతో గణబాబుని హర్షధ్వనులతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో యువ నేత మౌర్యసింహ, కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న తదితర నాయకులు పాల్గొన్నారు. క్లస్టర్, బూత్ కమిటీల సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.



## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

- పి పి పి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలు మానుకోవాలి:వైసిపి10 వ వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు13:**కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి పేద,మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందరిని ద్రాక్ష గానే మిగిలే చర్యలకు పాల్పడుతుందని, ప్రభుత్వ ఆస్తులను రక్షించడంతోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకుని తీరుతామని వైసీపీ పదవ వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు తెలిపారు. గురువారం పదో వార్డు ఎస్ ఐ జి నగర్ 67వ బూత్ పరిధిలో బూత్ కన్వీనర్ లు నాయకులు కార్యకర్తలతో గడప గడపకు వెళ్ళి కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేద పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న విధానాన్ని, ప్రజలకు తెలియజేస్తూ సంతకాల సేకరణను చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి,క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుజాషువా, ప్రచార విభాగం అధ్యక్షులు రౌతు సంతోష్,మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్, ఎస్టీ విభాగం అధ్యక్షురాలు మడకం కుమారి, కార్యవర్గ సభ్యులు మాచర్ల రవికుమార్, రామాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాధనతో తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి.




**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 13 పెన్ పవర్.**ప్రకృతి వ్యవసాయం సాగుతో ఆరోగ్యకరమైన పంటలు పండించండి. గురువారం నాడు మాజీ అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ అడ్డాకుల చిన్నారావు పిలుపునిచ్చారు.వ్యవసాయ శాఖ ఏపీ సీఎన్ఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో.చేపడుతున్న ప్రకృతి వ్యవసాయం నిర్వహణలో భాగంగా.గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ గ్రామంలో దీవెన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేస్తూ బుధవారం స్తానిక మాజీ సర్పచ్ అడ్డాకుల కుసుమమ్మ చేతుల మీదుగా ప్రారంభించడమైనది.ఈ కార్ర్యమంలో పాల్గొన్న మాజీ అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ.రసాయనిక ఎరువులు,క్రిమి సంహారక మందులకు బదులుగా ప్రకృతి ప్రసాదించే వనరులతో తయారు చేయబడుతున్న ద్రావణాలు,కషాయాలు వినియోగించుట ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండిచడమే గాక, తక్కువ పెట్టుబడులతో అధిక రాబడి విచ్చేలా గిరిజన రైతులు అందుబాటులో గల ఈ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను విధిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆర్వైఎస్ ఎస్ సహకారంతో ఈ బి ఆర్ సి సెంటర్ ను నెలకొల్పినట్టు బయో ఇన్పుట్ సెంటర్ నిర్వాహకులు కిల్లక వెంకటేష్,ఆరిక సుజాత తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడ్డాకుల జయబాబు,తోయక మల్లేష్,మహిళా ప్రతినిధి మండంగి ప్రభావతి తదితర గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర డీజీపీకి స్వాగతం పలికిన విశాఖ రేంజ్ డిఐజి



**విశాఖపట్నం, నవంబర్ 13:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈరోజు విశాఖపట్నం సిటీలో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు సందర్భంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడానికి విశాఖపట్నం విచ్చేశారు. రాష్ట్ర డీజీపీ రాకను విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ) గోపినాథ్ జట్టి ఘనంగా స్వాగతించారు. రేంజ్ డీఐజీ పూలమొక్కను సమర్పించి, ఆత్మీయంగా అభివందనాలు తెలిపారు.

ఈ సందర్భంగా, సదస్సు నిర్వహణలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడం, పోలీస్ సిబ్బంది సమన్వయం, ట్రాఫిక్ నియంత్రణ, ఘటనలకు ముందస్తు చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై రాష్ట్ర డీజీపీ, రేంజ్ డీఐజీ మధ్య సమగ్ర చర్చ జరిగింది. రాష్ట్ర డీజీపీ భద్రతా చర్యల్లో ప్రతి విభాగానికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు మరియు సదస్సు సమయంలో ఎలాంటి అసౌకర్యం లేకుండా భద్రతా ఏర్పాట్లను నిర్వహించాలని అభ్యర్థించారు. విశాఖపట్నం రేంజ్ పోలీస్ అధికారులు సదస్సు భద్రతా ఏర్పాట్లలో శ్రద్ధ వహిస్తారని, రాష్ట్ర డీజీపీ ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు.

# అనకాపల్లి జిల్లాలో వరుస హుండీ చోరీల కేసుల్లో కీలక విజయం






**ముగ్గురు యువకులను అదుపులోకి జిల్లా పోలీసులు**

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 13 :** ఇటీవలి కాలంలో అనకాపల్లి జిల్లాలోని పలు మండలాల్లో చోటుచేసుకున్న వరుస దేవాలయ హుండీ చోరీల కేసులను ఛేదించడంలో జిల్లా పోలీసులు కీలక విజయాన్ని సాధించారు. చోడవరం పోలీసులు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.66వేలు విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం చేసుకున్నారని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఇటీవల చోడవరం, బుచ్చయ్యపేట, వి.మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో రాత్రి వేళల్లో దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను గుర్తించి పట్టుకున్నామని చెప్పారు.

**నిందితుల వివరాలు:**

1. రాసూరి పోతురాజు (20), తండ్రి అప్పారావు, బుడబుక్కల (ఎస్టి), దొరబాబు కాలనీ, వడ్డాది గ్రామం, బుచ్చయ్యపేట మండలం.
2. ముగ్గురు మైనర్ బాలురు (జే1, జే 2, జే3) వీరంతా బుచ్చయ్యపేట మండలం నివాసితులు. వీరిలో జే3 పరారీలో ఉన్నాడు. నిందితులు జల్సాలకు, చెడు వ్యసనాలకు బానిసై, దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో హుండీ చోరీలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. దొంగలించిన బంగారం, వెండి, నగదును విజయరామరాజుపేట ప్రాంతంలో దాచిపెట్టి, వడ్డాది నుండి చోడవరం వైపు వస్తుండగా గౌరిపట్నం వద్ద పోలీసులు పట్టుకున్నారు.

**పోలీస్ విచారణలో బయటపడ్డ అంశాలు:**

మొత్తం 26 కేసులు వీరి పాల్పాటుతో నమోదు అయ్యాయి. చోడవరం 02 కేసులు, బుచ్చయ్యపేట 11 కేసులు, వి.మాడుగుల 09 కేసులు, చీడికాడ 02 కేసులు, దేవరాపల్లి 02 కేసులు. వీరిలో ఒకరు అన్ని కేసుల్లో పాల్గొనగా, మరో వ్యక్తి ఒక్క నేరంలో మాత్రమే పాల్పడినట్లు విచారణలో తేలింది.

**పోలీసుల దర్యాప్తు బృందం:**

ఈ కేసు ఛేదన ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో, అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఎల్. మోహనరావు, అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో జరిగింది.

చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు మరియు పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించి ఆధునిక సాంకేతిక పద్ధతుల సహాయంతో నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ దర్యాప్తు బృందాన్ని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు:**

ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఇళ్లలో విలువైన వస్తువులు, నగదు భద్రపరచేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బయటకు వెళ్లే వారు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

అలాగే దేవాలయాల్లో భద్రతా ఏర్పాట్లు కచ్చితంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సైలు బి.నాగకార్తీక్, బి.జోగారావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నిర్మూలన సమాజ సాధికారత కోసం సైకిల్ ర్యాలీ







**అనకాపల్లి జిల్లా పోలీసులు అవగాహన యాత్ర**

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 13 :** మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు అనకాపల్లి జిల్లా పోలీసులు "సమాజ సాధికారత కోసం సైకిల్ ర్యాలీ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవంబర్ 12 నుంచి డిసెంబర్ 6 వరకు పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ర్యాలీ కొనసాగుతుంది.

నక్కపల్లి మండలం అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ తిమ్మాపురం, పెద్దగుమ్ములూరు, కైలాసపురం, కోటవురట్ల గ్రామాల మీదుగా సాగింది. మార్గమధ్యంలో యువత, రైతులు, మహిళలకు మాదకద్రవ్యాల హానికర ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ ఎల్. రామకృష్ణ, ఎస్సై విభీషణరావు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**గంజాయి సాగు నిర్మూలనలో విజయాలు:**

ఏఎస్ఆర్ జిల్లాలో గంజాయి సాగు 2021లో 7,515 ఎకరాల నుంచి 2025 నాటికి కేవలం 0.10 సెంట్లకు తగ్గడం పోలీసుల కృషికి నిదర్శనం. డ్రోన్ నిఘా, సాటిలైట్ సర్వే, భూసర్వే వంటి ఆధునిక పద్ధతుల ద్వారా స్థిరమైన ఫలితాలు సాధించారు.

**యువత సాధికారత కార్యక్రమాలు:**

పోలీసులు 'నిర్మాన్', 'స్ఫూర్తి', 'ప్రేరణ' కార్యక్రమాల ద్వారా గిరిజన విద్యార్థులు, మహిళలకు ఉద్యోగ, నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.

**రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం:**

2024-25లో 10,817 ఎకరాలకు 46.85 లక్షల మొక్కలు, 22 రకాల పంటల విత్తనాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలోనే అతి పెద్ద స్థాయిలో 18,314 కార్యక్రమాలు నిర్వహించి, 10.41 లక్షల మందికి చైతన్యం కల్పించారు. విద్యార్థుల రక్షణ కోసం 3,988 ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా పోలీసులు చట్ట పరిరక్షణతో పాటు సమాజ పరివర్తన, యువత సాధికారత, మాదకద్రవ్యాల రహిత భవిష్యత్తు నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# ఆటో ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు తక్షణ సహాయం

**ఉత్తమ వైద్యం అందించాలని అధికారులను ఎమ్మెల్యే గణబాబు ఆదేశం**





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 13 :** జీవీఎంసీ 92వ వార్డులోని వెంకటాపురం హై స్కూల్ విద్యార్థులు %జా, దీజ% కాలనీ పరిసరాల్లో ప్రయాణిస్తుండగా జరిగిన ఆకస్మిక ఆటో ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ సంఘటనపై సమాచారం అందిన వెంటనే ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్పందించి, గాయపడిన విద్యార్థులకు తక్షణం ఉత్తమ వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే గణబాబు సూచనల మేరకు 30 బెడ్స్ హాస్పిటల్ వైద్యులు ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులను వైద్యపరీక్షలు నిర్వహించి తగిన చికిత్స ప్రారంభించారు. ఈ సందర్భంలో 92వ వార్డ్ ఇన్‌చార్జ్ దాడి రమేష్ నాయుడు, వార్డ్ అధ్యక్షులు కంపర ఆనంద్, బొడ్డేటి విజయ్, రమణ (పెప్సి) తదితరులు సంఘటన స్థలంలో హాజరై బాధిత విద్యార్థుల పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. స్థానిక ప్రజలు ప్రభుత్వ విప్ గణబాబు వేగవంతమైన స్పందనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గణబాబు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 21 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం, గోపాలపట్నం నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ప్రభుత్వం విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళా నవంబర్ 21, 2025న మల్కాపురం, మరిడిమాంబ కల్యాణ మండపంలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ రమేష్ పాల్గొని, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ మేళా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, విశాఖ ప్రాంతంలోని నిరుద్యోగ యువత తమ ప్రతిభను ప్రదర్శించి, సరైన ఉద్యోగావకాశాలు పొందడానికి ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి టిడిపి వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, శరగడం రాజశేఖర్, ముర్రు వాణి హాజరై, జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు మంచి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కూటమి నేతలు, సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విప్ గణబాబు మాట్లాడుతూ ప్రతి యువకుడికి ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇలాంటి కార్యక్రమాలు యువత భవిష్యత్తును వెలిగించే దిశగా ముందడుగు" అని పేర్కొన్నారు.

## విశాఖ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఆర్‌పిఎఫ్ ఐజీ



**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 13 :** విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపినాథ్ జట్టి, గురువారం 234 బటాలియన్ సిఆర్పిఎఫ్ ప్రధాన కార్యాలయం, బక్కన్నపాలెం వద్ద సిఆర్పిఎఫ్ ఐజీ విపుల్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ భేటీ సందర్భంగా ఇద్దరు ఉన్నతాధికారులు ఎల్‌డబ్ల్యూఈ పరిస్థితులపై, భద్రతా చర్యలపై, సంయుక్త ఆపరేషన్ల సమన్వయంపై, అలాగే సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు.

డీఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతూ సభ్యసమాజ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్ర పోలీస్ మరియు సిఆర్పిఎఫ్ బలగాల పరస్పర సహకారం అత్యంత కీలకమైంది. సమన్వయంతో పనిచేయడం ద్వారా ఎల్‌డబ్ల్యూఈ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు," అని తెలిపారు. సమావేశం ముగింపు సందర్భంగా, డీఐజీ సిఆర్పిఎఫ్ ఐజీకి పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య భవిష్యత్‌లో కూడా రాష్ట్రం శాంతి భద్రతల పరిరక్షణకు పరస్పర సహకారాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.

## వార్డుల టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జిగా దాడి సురేష్ ప్రమాణ స్వీకారం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 13 :** జీవీఎంసీ 89, 92వ వార్డుల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిగా దాడి సురేష్ నియమితులై, స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు సమక్షంలో పశ్చిమ నియోజకవర్గ కేంద్ర కార్యాలయం, గోపాలపట్నంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.

క్లస్టర్ ఇన్‌చార్జిగా దాడి సురేష్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన మా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, అలాగే మా గురువర్యులు మరియు మార్గదర్శకులు ప్రభుత్వ విప్ గణబాబుకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి, గ్రామస్థాయిలో పార్టీ బలపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 89వ వార్డు టిడిపి నాయకులు అయితం శెట్టి గోపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ పొన్నాడ రమణ, అలాగే వార్డు స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణం పార్టీ జెండాలు, నినాదాలతో కళకళలాడింది. నాయకులు దాడి సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ విజయపథంలో ముందుకు నడిపించాలన్నారు.

## వేడి' పెంచిన కాఫీ కార్మికులు

**డివిజనల్ కార్యాలయం ముందు వంట వార్పు**



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 13 :-** కాఫీ సంస్థలో కొనసాగుతున్న సమ్మె ఎనిమిదవ రోజుకూడా ఉధృతంగా సాగింది. గురువారం డివిజనల్ కార్యాలయం ముందు వంటవార్పు నిర్వహిస్తూ కార్మికులు, హెల్పర్లు నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించకుండానే అగ్రిమెంట్ కుదిరిందని ప్రకటించిన డివిజనల్ మేనేజర్ల చర్యను కార్మికులు తీవ్రంగా ఖండించారు. సంస్థ రక్షణకూ, కార్మికుల భవిష్యత్తు భద్రతకూ పోరాటం చేస్తున్నామన్నా, యాజమాన్యం స్పందించకపోవడం దుర్మార్గమని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోరి వెంకటగిరి, వెంకటేష్, కనకవల్లి, బాలకృష్ణ, నాగేశ్వరరావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోనూ ఉగ్రలింక్ లు



**విజయవాడ, నవంబర్ 14, పెన్ పవర్:** ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వివరాలతో పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద సానుభూతిపరులను పట్టుకుంటోంది. బుధవారంఆంధ్రప్రదేశ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ విస్తృత సోదాలు చేపట్టింది. గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉగ్ర మూలాలు, రాడికలైజేషన్ నెట్‌వర్క్‌లపై అనుమానంతో అధికారులు దాడులు చేశారు. 5మందిని డిటేన్ చేసి, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, రాడికల్ మెటీరియల్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఏపీలో –కొరసాన్ మూలాలు బయటపడ్డాయి. ఢిల్లీ పేలుడుకు ఏపీ లింక్ ఉందా అనే అనుమానంతో జాతీయదర్యాప్తు సంస్థ ఆదిశగా విచారణ చేస్తోంది. రాష్ట్ర పోలీస్, %ూు%లతో కలిసి ఈ ఆపరేషన్ జరుగుతోందిఢిల్లీ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన స్పెషల్ టీమ్‌లు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఏపీలోనిమూడు కీలక ప్రాంతాల్లో సోదాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. గుంటూరులో అహ్మద్ అలీ అనే యువకుడి ఇంటిపై దాడి చేసి, %×ూ×ూ% ప్రచార మెటీరియల్, టెలిగ్రామ్ చాట్ లాగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అతన్నిడిటేన్ చేసి, విచారణ చేస్తున్నారు. గతంలో ఈ యువకుడు రాడికలైజేషన్ గ్రూపుల్లో చాట్‌లు చేసినట్టు తేలింది. విజయనగరం మదరసాలో మూలాలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ ఆధారంతో జాతీయ దర్యాప్తు సంస్థటీమ్‌సోదాలు చేసింది. ముగ్గుర్ని డిటేన్ చేశారు. విశాఖపట్నం మధురవాడ, మునసవాడలో రెండు ఇళ్లలో దాడులు చేశారు. ఇద్దరు బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరు రాడికలైజ్డ్ యువకులను రిక్రూట్ చేసి, ఢిల్లీపేలుడుకు లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్టు అనుమానం. గత నెలలో ఏపీలోని విజయనగరంలో కాన్స్పిరసీ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఇక్కడ ఇద్దరు మౌల్వీలు ఆన్‌లైన్ రాడికలైజేషన్ చేసి,యువకులను రిక్రూట్ చేసినట్టు తేలింది. గుంటూరు, విశాఖలో కూడా మూలాలు బయటపడినందున విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్‌లు, %ూు% టీమ్‌లు విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య నగరాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కు "సస్పిషియస్ ఆబ్జెక్టులు కనిపిస్తే 100 డయల్ చేయండి" అని సూచించారు. రాడికలైజేషన్ గ్రూపులు, ఫండింగ్ సోర్సెస్‌పైఎన్ఐఏ దృష్టి పెట్టింది.

## ఆత్మ పరిశీలనలో తప్పొప్పులు గుర్తించిన ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ, నవంబర్ 14, పెన్ పవర్:**మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాష్ జగన్ హయాంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు , మాజీ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌లకు పబ్లిక్‌గా క్షమాపణలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న ప్రవీణ్ ప్రకాష్, తన తప్పులను ఒప్పుకుంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశారు. 30 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం కలిగి ఉన్నాను. ఒక్క రూపాయి కూడా అవినీతి ద్వారా సంపాదించలేదు. ఎప్పుడూ చట్ట విరుద్ధంగా ఫైల్‌లలో నోటింగ్ చేయలేదు, అనుమతి ఇవ్వలేదు. నా జూనియర్లకు కూడా అలాంటి సూచనలు చేయలేదు అని అన్నారు. గత ఏడాది జూన్–జూలైలో విజయవాడలో ఉండగా సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్‌కు గురికావడంతో మానసికంగా కుంగిపోయానని, అది %ఎ=ూ% తీసుకోవడానికి కారణమైందని వెల్లడించారు. అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చిన తర్వాత ఏడాది పాటు ఆత్మపరిశీలన చేశానని, తన తప్పులను గుర్తించానని చెప్పారు. 2000–2004 మధ్య గుంటూరు, విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల నుంచి ఎంతో ప్రేమ, ఆదరణ, హీరో వర్షిప్ లభించిందని ప్రవీణ్ ప్రకాష్ గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, కెనడాలలో కూడా గుంటూరు–విజయవాడ ప్రజలు నన్ను గుర్తుపట్టి ఆప్యాయంగా మాట్లాడేవారు. అది నాకు ఆక్సిజన్ లాంటిది, పని చేయడానికి ప్రేరణ అని అన్నారు. అయితే, సడెన్‌గా ఆ ఆదరణ ట్రోలింగ్‌గా మారడం తనలో మానసిక ఆందోళన కలిగించిందని, ఆత్మపరిశీలనలో సమాజం తనపై పెట్టుకున్న అంచనాలకు తగ్గట్టు వ్యవహరించలేకపోయానని గ్రహించానని చెప్పారు.ముఖ్యంగా 2020లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పుడు వచ్చిన ఒక ఫైల్ గురించి ప్రవీణ్ ప్రకాష్ వివరించారు. డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన ఆ ఫైల్‌లో అడిషనల్ ఏబీ వెంకటేశ్వరరావు (1989 బ్యాచ్ %ూూ%)పై డిసిప్లినరీ యాక్షన్ సిఫార్సు చేసిన అంశానికి సంబంధఇంచినది. "చార్జెస్ ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా కనిపించాయి. కానీ ప్రాక్టీస్‌లో అలాంటివి ఆమోదయోగ్యమే. ఉదాహరణకు, గవర్నమెంట్ వాహనాన్ని ప్రైవేట్ పనికి ఉపయోగించినప్పుడు చెల్లింపు చేయాలని రూల్ ఉంది. కానీ 30 ఏళ్ల కెరీర్‌లో ఎవరూ అలా చేయరు, అది సాధారణమే" అని వివరించారు.అయితే, ఆ ఫైల్‌ను చట్టపరమైన దృక్కోణం నుంచి మాత్రమే పరిశీలించి, యాక్షన్ సిఫార్సు చేశానని, ఇప్పుడు అది తప్పని గ్రహించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. "ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న నాకు సమాజం ఎక్స్‌పెక్టేషన్ ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తో ఫైల్‌లు పరిశీలించాలి. రోల్ రివర్సల్ టెస్ట్ అప్లై చేస్తే %–% ఆ చార్జెస్ నాపై ఉంటే న్యాయమా? %–% అని ఆలోచిస్తే, ఆ ప్రతిపాదనను తిరస్కరించాల్సింది" అని చెప్పారు. ఇలాంటి పరిస్థితే జాస్తి కృష్ణకిషోర్ కేసులో కూడా జరిగిందని, ఆ ఇద్దరికీ తన నిర్ణయాల వల్ల మానసిక, సామాజిక బాధలు కలిగాయని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. "ఏబీ వెంకటేశ్వరరావు , కృష్ణకిషోర్ లకు ఫోన్ చేసి సారీ చెప్పాను. కానీ మనిషి సామాజిక జీవి కాబట్టి, పబ్లిక్‌గా కూడా క్షమాపణలు చెబుతున్నాను. మీరు మీ మనసులో నన్ను క్షమించండి" అని భావోద్వేగంగా అన్నారు. ఢిల్లీలోని స్నేహితులు ఈ అపాలజీపై ప్రశ్నించగా, "ఇది నా స్వార్థపరమైన చర్య కాదు. వారి బాధలను తిరిగి తీసుకురాలేను, కానీ నా మనసు శుభ్రం చేసుకోవాలి. భవిష్యత్తులో నా కెరీర్ 2.0లో ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తోనే నిర్ణయాలు తీసుకుంటాను" అని సమాధానమిచ్చారు.

## బుట్టా రేణుకాకు కష్టకాలమేనా

**కర్నూలు, నవంబర్ 13, పెన్ పవర్::**మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుకను ఎమ్మిగనూరు ఇన్ ఛార్జి నుంచి తప్పించి వైసీపీ నాయకత్వం పెద్ద తప్పు చేసిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అక్కడ ఆమెను కొనసాగించకుండా కర్నూలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా నియమించడంతో బుట్టా రేణుక సామాజికవర్గం ఫ్యాన్ పార్టీకి రివర్స్ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. 2014లో వైసీపీ నుంచి బుట్టా రేణుక కర్నూలు పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. అయితే అప్పట్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో ఆమె పార్టీ మారారు. టీడీపీలోకి వెళ్లినా ఆమెకు సరైన ప్రాధాన్యత లభించకపోవడంతో తిరిగి వైసీపీ చెంతకు చేరారు. మొన్నటి ఎన్నికల్లో బుట్టా రేణుకకు ఎమ్మిగనూరు అసెంబ్లీ టికెట్ ను జగన్ ఇచ్చారు.అయితే మొన్నటి కూటమి గాలిలో బుట్టా రేణుక కూడా ఓటమి పాలయ్యారు. అయితే ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లాలో ఎక్కువగా బుట్టా రేణుక సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఎమ్మిగనూరు నుంచి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని బుట్టా రేణుక అక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీకి అనుకూలంగా మారుతుందని, అన్నీ అనుకున్నట్లు జరిగితే తాను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కావచ్చని బుట్టా రేణుక నిన్న మొన్నటి వరకూ భావించారు. కానీ ఒక్కసారిగా పార్టీ నాయకత్వం ఆమెను అక్కడి నుంచి తప్పించి కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించడంతో ఆమె నిరాశకు గురయ్యారు. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి వర్గానికి, బుట్టా రేణుకకు మధ్య గ్యాప్ పెరగడంతోనే వైసీపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ సామాజికవర్గం కోణంలో అది పార్టీకి ఇబ్బంది తెచ్చిపెడుతుందని భావిస్తున్నారు. ఎమ్మిగనూరు వైసీపీ ఇన్ ఛార్జిగా చెన్నకేశరెడ్డి కుమారుడు రాజీవ్ రెడ్డిని నియమించడం పట్ల కూడా రేణుక వర్గంలో అసంతృప్తి తలెత్తిందంటున్నారు. ఇద్దరినీ చెరోచోటికి పంపామని, అంతా సెట్ అయినట్లేనని పార్టీ నాయకత్వం భావిస్తున్నా భవిష్యత్ లో మాత్రం రాజకీయంగా ఇబ్బందులేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మరి వైసీపీ నాయకత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం కర్నూలు జిల్లాపై కూడా పడే అవకాశం లేకపోలేదంటున్నారు. బీసీలకు అన్యాయం జరిగిందన్న భావన వ్యక్తమవుతుంది. బుట్టారేణుక ప్రస్తుతం సైలెంట్ గా ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# వైసీపీని కార్నర్ చేస్తున్న జనసేనాని

**విజయవాడ, నవంబర్ 13, పెన్ పవర్:**

ఏపీలో ఆ మూడు పార్టీలు కలవడానికి..పవర్‌లోకి రావడానికి..కూటమి లాంగ్ లీవ్ స్లోగన్ బలంగా వినపడానికి ఆయనే కారణం. జనం మెచ్చిన నేతగా..హైందవ సేనానిగా..మీరా మీరా మీసం తెప్పే భగత్‌సింగ్‌లాగా..ఏపీ పాలిటిక్స్‌లో నిత్యం ఓ వెలుగు వెలుగుతున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన ఏం మాట్లాడిన..ఏ అంశం మీద రియాక్ట్ అయిన చర్చనీయాంశమే. లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్‌పై పవన్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.శ్రీవారి లడ్డూ కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి సంబంధించిందన్న పవన్..దర్యాప్తులో బయటపడుతున్న అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ అనేది హిందూ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తుందని..సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే అంటూ మరోసారి వాయిస్ రేజ్ చేశారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని..అది ఒక భక్తి భావన, ఆధ్యాత్మిక భావోద్వేగం అంటూ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. లడ్డూ కానీ తిరుమల పవిత్రతను కానీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పవన్.తిరుమల లడ్డూ ఇష్యూపై దర్యాప్తు స్పీడప్ అయింది. కీలక వ్యక్తుల దర్యాప్తు వేళ..పవన్ ట్వీట్ చేయడం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. అయితే తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్ అందరి వేళ్లు..అప్పటి ప్రభుత్వంపై, గత టీడీపీ పాలకులవైపే చూపిస్తున్నాయి. ఓవైపు సిట్ టీమ్ దర్యాప్తు డిటేయిల్స్..న్యూస్ హెడ్‌లైన్‌గా మారగా..వైసీసీ కార్నర్ అవుతోంది. ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విచారణకు హాజరవగా..టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నుంచి పిలుపురావడం కలకలం రేపుతోంది.సేమ్‌టైమ్ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి వాంగ్మూలం ఇచ్చారన్న ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో పవన్ రియాక్ట్ అవడం అంటే..గత ప్రభుత్వంపై మరోసారి అటాక్‌కు దిగినట్లేనన్న టాక్ వినిపిస్తోంది.

హిందుత్వ ఎజెండాతోనే పవన్ ట్వీట్ చేసినా..అది పూర్తిగా వైసీపీ తీరును ఎండగట్టేలా..హిందువుల మనసు గెలుచుకునేలా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు





ఇప్పటికే వరుస కేసులు, నేతల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేటెస్ట్‌గా నకిలీ లిక్కర్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. ఇక తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. అయితే ఈసారి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారు కూటమి నేతలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డిని గట్టిగానే టార్గెట్ చేశారన్న ప్రచారం సాగుతోంది.చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూముల ఫొటోలను తీసినట్లు మొన్న క్యాబినెట్ భేటీలో చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డి లెక్కలన్నీ తీస్తున్నామని కూడా పవన్ అన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ఎవరిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేయరు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డిని నిన్ను వదలా అంటున్నారు.నిజానికి పెద్దిరెడ్డి, చంద్రబాబుకు మధ్య ఏళ్ల నాటి వైరం ఉందంటారు. కానీ సీబీఎన్ రాజకీయ ప్రత్యర్థిపై పవన్ ఫోకస్ పెట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో పిఠాపురంలో పవన్‌ను ఓడించేందుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ..ఎస్పెషల్‌గా ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కూడా పవన్ మిథున్‌రెడ్డి పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత పవన్ గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఏరి కోరి అటవీ శాఖను తీసుకున్నారు పవన్. పెద్దిరెడ్డి లెక్క తేల్చడానికి పవన్ అటవీశాఖను తీసుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆ ప్రచారానికి తగ్గట్టుగా ఇప్పుడు దూకుడు కనిపిస్తోంది. ఇలా ఆల్ రౌండర్‌గా టీమ్ కూటమిని ఎప్పుడూ లైమ్‌లైట్‌లో ఉంచుతున్నారు సేనాని. ఆయన దూకుడు..అంతకు మించి వ్యూహం..కూటమికి ఇంకెంత అడ్వాంటేజ్‌గా మారుతుందో చూడాలి మరి.

# కాపులప్పాడులో ఐటీ క్యాంపస్

**విశాఖపట్టణం, నవంబర్ 13, పెన్ పవర్:**

విశాఖపట్నంలోని కాపులుప్పాడలో మరో అత్యాధునిక ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ ఈ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ సుమారు రూ. 115 కోట్లు పెట్టుబడి రానుంది. ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 2 వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కొత్త క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక విభాగాలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం ఈ సంస్థకు ఎకరం రూ. కోటి చొప్పున, మొత్తం 4ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.విశాఖలో 1.35 లక్షల కోట్లతో గూగుల్ కు చెందిన అనుబంధ సంస్థ

ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికిముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు




చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశకార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలనుఅందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వంఆదేశాలు ఇచ్చింది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు

విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# విడుదల రజనీకి వరుస కష్టాలు



**గుంటూరు, నవంబర్ 14, పెన్ పవర్:**విడదల రజిని.. వైసీపీ హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ఆమె. అప్పట్లో ఓ రేంజ్‌లో హవా నడిపించారు. చిలకలూరిపేటలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన తర్వాత సీనియర్లను కాదని మంత్రిఅయిన ఈ మహిళా నేత..2024లో మరొక నియోజకవర్గం పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు.ఆ తర్వాత తిరిగి సొంత నియోజకవర్గం చిలకలూరిపేటకు వచ్చారు. అప్పటి నుంచి ఆమెకు అన్నీ సవాళ్లేఎదురవుతున్నాయి. ఓవైపు రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులను ఫేస్ చేస్తున్న ఆమె.. మరోవైపు కేసులు, అవినీతి ఆరోపణలు..ఒకదాని తర్వాత మరోక ఇష్యూతో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. సేమ్‌టైమ్‌మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఆమె ఫ్యామిలీ మెంబర్స్, తన పీఏలపై కూడా అలిగేషన్స్ ఎక్కువయ్యాయి.

విడదల రజిని గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిన తర్వాత సొంత ఇంటిలో కుంపట్లు మొదలయ్యాయి. రజని మరిది గోపి, పీఏ రామకృష్ణ మీద అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చిలకలూరిపేటను గోపిచూసుకుంటాడు అనే ప్రచారం జరిగింది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు నేపథ్యంలో కుంటుబం రెండుగా విడిపోయందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ఫ్యామిలీలో విభేదాలు, అవినీతి ఆరోపణలు, కేసుల సంగతి అలాఉంటే..రాజకీయంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు విడదల రజిని. మొన్నటి వరకు వైసీపీలో ఉన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరిపోయారు. అటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వర్గం..ఇటుమర్రి వర్గం..మరోవైపు పుల్లారావు ఇలా మూడు దిక్కుల నుంచి విడదలను పొలిటికల్‌గా కార్నర్ చేస్తున్నారట. అయితే చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలంటే ఆ ముగ్గుర్ని తట్టుకొని నిలబడే నేతేవరు లేరట. అందుకేవిడదల రజినినే కంటిన్యూ అవుతున్నారని అంటున్నారు.చిలకలూరిపేట అంటేనే కమ్మ సామాజిక వర్గం ఎక్కువ ఉండే సెగ్మెంట్. అలాంటి నియోజకవర్గంలో బీసీ మహిళా పోటీ చేసి గెలిచింది. కానీ సామాజిక వర్గాలపరంగా అక్కడా ఇప్పటికే చుక్కెదురే అవుతుంది. 2019 ఎన్నికల్లో తనని ఓడించేందుకు ప్రయత్నాలు జరిగాయని, మర్రి రాజశేఖర్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఓడించేందుకు ప్రయత్నం చేశారని గతంలోనే జగన్‌కుచెప్పుకున్నారు విడదల. ఇప్పుడా ఇద్దరు నేతలు టీడీపీలో ఉన్నారు.అయితే చిలకలూరిపేట ఇంచార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి విడదల రజినిని రేపల్లెకు మారుస్తారనే ప్రచారం జరుగుతోంది. పేటలో రజినిపై క్యాడర్‌లోఅసంతృప్తి ఎక్కువగా ఉందని అంటున్నారు. వరుస ఇష్యూస్ నేపథ్యంలో రజినిని చిలకలూరిపేట నుంచి..రేపల్లెకు మారుస్తారంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం రేపల్లె ఇంచార్జ్‌గా ఈవూరి గణేష్ ఉన్నారు.సీనియర్ నేత మోపిదేవి వెంకటరమణను కాదని గణేష్‌కు టికెట్ ఇస్తే, ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆయన పార్టీని పెద్దగా పట్టించుకోవడం లేదట.దీంతో రజినిని రేపల్లెకు మార్చి చిలకలూరిపేటకు కొత్తవారిని తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. పొన్నూరులో కూడా ప్రస్తుతం సరైన ఇంచార్జ్ లేరన్న వాదన వినిపిస్తోంది. దీంతో రజినిని అక్కడికి మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుజరగనున్న నేపథ్యంలో ఇంచార్జ్‌ను మార్చాలని కొంతమంది వైసీపీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారట. దీంతో రజినిని మార్చి మరొక నియోజకవర్గంకు పంపుతారా లేక చిలకలూరిపేటకే పరిమితం చేస్తారా అనేది వేచిచూడాలి.

# కెప్టెన్సీ ఇస్తేనే రాజస్థాన్‌కు.. షరతు పెట్టిన రవీంద్ర జడేజా!

- ఐపీఎల్‌లో సంచలన ప్లేయర్ ట్రేడింగ్‌కు రంగం సిద్ధం
- చెన్నైకి సంజూ శాంసన్, రాజస్థాన్‌కు జడేజా, శామ్ కరన్
- రాజస్థాన్ కెప్టెన్సీ ఇస్తేనే డీల్‌కు ఒప్పుకుంటానన్న జడేజా
- ఇద్దరు స్టార్ ఆటగాళ్లను రూ.18 కోట్ల చొప్పున రిటైన్ చేసుకున్న ఫ్రాంచైజీలు
- 2008లో రాజస్థాన్‌తోనే ఐపీఎల్ అరంగేట్రం చేసిన జడేజా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ, ఆటగాళ్ల ట్రేడింగ్‌పై ఊహాగానాలు జోరందుకున్నాయి. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్) మధ్య ఒక భారీ మార్పిడి ఒప్పందం జరగనుందనే వార్తలు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ డీల్‌లో భాగంగా రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్‌ను చెన్నైకి ఇచ్చి, అందుకు బదులుగా స్టార్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శామ్ కరన్‌లను రాజస్థాన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.వివిధ నివేదికల ప్రకారం ఈ ట్రేడింగ్ దాదాపు ఖరారైనట్లే. అయితే, రాజస్థాన్ రాయల్స్‌కు తిరిగి వెళ్లేందుకు జడేజా ఒక కీలకమైన షరతు పెట్టినట్లు సమాచారం. జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ డీల్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన మరో రెండు, మూడు రోజుల్లో వెలువడే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు.సంజూ శాంసన్ దశాబ్ద కాలంగా రాజస్థాన్ రాయల్స్‌కు ముఖ్యమైన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఆ జట్టు తరపున అత్యధిక పరుగులు (4027) చేసిన రికార్డు కూడా అతని పేరు మీదే ఉంది.

అయితే, 2025 సీజన్ తర్వాత జట్టు మారాలని ఉందని సంజూ యాజమాన్యానికి తెలియజేయడంతో వారు ఇతర ఫ్రాంచైజీలతో ట్రేడింగ్ అవకాశాలను పరిశీలించడం ప్రారంభించారు. ఐపీఎల్ 2025 వేలానికి ముందు శాంసన్‌ను రాజస్థాన్ రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది.మరోవైపు రవీంద్ర జడేజా 2012 నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌లో అంతర్భాగంగా ఉన్నాడు. సీఎస్‌కే గెలిచిన ఐదు టైటిళ్లలో మూడింటిలో అతను కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తర్వాత రెండో ప్రాధాన్య ఆటగాడిగా జడేజాను కూడా సీఎస్‌కే రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఇప్పటివరకు 254 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన జడేజా, 143 వికెట్లతో సీఎస్‌కే తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 2022లో జడేజాకు సీఎస్‌కే కెప్టెన్సీ అప్పగించినా, జట్టు పేలవ ప్రదర్శన కారణంగా మధ్యలోనే అతన్ని తొలగించి ధోనీకి తిరిగి పగ్గాలు అప్పగించారు.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, రవీంద్ర జడేజా తన ఐపీఎల్ కెరీర్‌ను 2008లో రాజస్థాన్ రాయల్స్‌తోనే ప్రారంభించాడు. ఆ ఏడాది రాజస్థాన్ టైటిల్ గెలిచిన జట్టులో జడేజా సభ్యుడిగా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ అదే జట్టుకు కెప్టెన్‌గా తిరిగి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# RCB నుంచి ఐదుగురు ఔట్.. స్టార్ పేసర్‌కు కూడా డిఫెండింగ్ ఛాంపియన్ గుడ్ బై..?







**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ విడుదలకు బీసీసీఐ విధించిన డెడ్ లైన్ (నవంబర్ 15) సమీపిస్తుండటంతో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ కసరత్తు ముమ్మరం చేసింది. వచ్చే సీజన్ కోసం ఏ ఆటగాడిని జట్టులో కొనసాగించాలి.. ఎవరిని వదిలేయాలనే దానిపై సీరియస్?గా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఆర్సీబీ ఐదుగురు ఆటగాళ్లను విడుదల చేసే ఛాన్స్ ఉన్నట్లు క్రీడా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. అంచనాల మేర రాణించకపోవడం, ఇతర కారణాలతో ఈ ఐదుగురు ప్లేయర్లను వేలానికి వదిలేసేందుకు ఆర్సీబీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరీ ఆర్సీబీ విడుదల చేయనున్న ఆ ఐదుగురు ఆటగాళ్లేవరో తెలుసుకుందాం.

జట్టులో కీలక పేస్ బౌలరైన యష్ దయాల్?ను ఆర్సీబీ వదిలేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. వేలంలో దయాల్‌ను రూ.5 కోట్లకు ఆర్సీబీ కొనుగోలు చేసింది. యాజమాన్యం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని దయాల్ నిలబెట్టుకున్నాడు. తన ప్రదర్శనతో ఆర్సీబీకి కొన్ని మ్యాచుల్లో విజయాలు అందించాడు. యశ్ దయాల్ ప్రదర్శనపై సంతృప్తిగానే ఉన్న ఆర్సీబీ.. ఇటీవల అతడిపై కేసులు నమోదు కావడంతో గుడ్ బై చెప్పాలని సమాచారం.

**లియామ్ లివింగ్‌స్టోన్:**

ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్?ను వేలంలో రూ. 8.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది ఆర్సీబీ. కానీ వెచ్చించిన ధరకు న్యాయం చేయడంలో లివింగ్‌స్టోన్ విఫలమయ్యాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో ఫెయిల్ కావడంతో లివింగ్ స్టోన్?ను వేలానికి ముందే విడుదల చేసే అవకాశం ఉంది.

**లుంగి ఎంగిడి:**

దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ లుంగీ ఎన్గిడి కూడా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నుంచి విడుదలయ్యే చాన్స్ ఉంది. గత వేలంలో కోటి రూపాయలకు ఎంగిడిని కొనుగోలు చేసింది ఆర్సీబీ. కానీ జట్టు కూర్పులో భాగంగా అతడికి ఎక్కువ మ్యాచులు ఆడే అవకాశం రాలేదు. గత సీజన్?లో ఎంగిడి కేవలం రెండు మ్యాచులు మాత్రమే ఆడి నాలుగు వికెట్లు పడగొట్టాడు.

**స్వప్నిల్ సింగ్:**

ఇండియన్ స్పిన్నర్ స్వప్నిల్ సింగ్?ను కూడా ఆర్సీబీ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. రూ.30 లక్షలకు సప్నిల్ సింగ్?ను ఆర్సీబీ కొనుగోలు చేయగా.. 2025 సీజన్ లో అతడికి ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. సీజన్ మొత్తం ఈ స్పిన్నర్ బెంచ్ కే పరిమితమయ్యాడు.

**రసిఖ్ దార్:**

యంగ్ ఇండియన్ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ దార్ కూడా ఆర్సీబీ నుంచి విడుదల కావొచ్చు. గత సీజన్ లో ఆర్సీబీ తరుపున రెండు మ్యాచులు ఆడిన యంగ్ బౌలర్ ఆశించిన మేర రాణించలేదు. రెండు మ్యాచుల్లో కేవలం ఒక వికెట్ మాత్రమే తీసి నిరాశపర్చాడు. దీంతో వచ్చే సీజన్ కోసం ఆర్సీబీ అతడిని కొనసాగించకపోవచ్చు.

# బాలయ్య 'అఖండ-2'.. అక్కడే తొలి అడుగు..

టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ.. అఖండ 2 తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా.. డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ తాండవం సాంగ్ ప్రోమో ఓ రేంజ్ లో అలరించింది. మ్యూజిక్ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. సాంగ్ పై పెద్ద ఎత్తున ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది.అయితే అఖండ మూవీలోని సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అందరినీ మంత్ర ముగ్ధులను చేసిన స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్.. ఇప్పుడు అఖండ 2తో మరోసారి అదరగొట్టేలా కనిపిస్తున్నారు. పవర్ ఫుల్, డివైన్ మోడ్ లో




అలరించనున్నట్లు తాండవం సాంగ్ ప్రోమో ద్వారా ఇప్పటికే అందరికీ క్లారిటీ వచ్చేసింది.తమన్ కంపోజ్ చేసిన ది తాండవం సాంగ్ ను దిగ్గజ గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ ఆలపించారు. ఏదేమైనా సాంగ్ కోసం ఇప్పుడు అంతా వెయిట్ చేస్తుండగా.. మరో రెండు రోజుల్లో పాట విడుదల అవ్వనుంది. ఈ నేపథ్యంలో తమన్ తాజాగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు. స్పెషల్ మీడియా రిలీజ్ చేశారు. తాండవం సాంగ్ ఫైనల్ మిక్సింగ్ కంప్లీట్ అయిందని తెలిపిన తమన్.. పాట ఫుల్ పవర్ ఫుల్ గా ఉంటుందని అంచనాలు పెంచారు. అదిరిపోయే బీట్ తో అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. అదే సమయంలో తాండవం సాంగ్ ను ముంబైలో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. జుహులోని పీవీఆర్ మాల్ లో విడుదల చేయనున్నామని ప్రకటించారు.ఇద్దరు గొప్ప గాయకులు శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన తాండవం సాంగ్ ను వినేందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని తమన్ వీడియోలో తెలిపారు. అయితే పాన్ ఇండియా రేంజ్ లో విడుదల అవ్వనున్న అఖండ ది తాండవం మూవీ ప్రమోషన్స్ తొలి అడుగు నార్త్ లో పడనుందన్నమాట. ఫస్ట్ సింగిల్ మంచి రెస్పాన్స్ అందుకుని మేకర్స్ లో జోష్ నింపుతుందనే అంచనాలు ఉన్నాయి. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



మోనాల్ గజ్జర్ యొక్క ఫ్యాషన్ స్టైల్‌లో మాస్టర్ క్లాస్



సోనమ్ బజ్వా తన గార్జియస్ స్టైల్‌తో తలలు పట్టుకుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com